# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 304, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 16- జనవరి - 2025


## చిన్న గ్రూపులుగానే దాడులు చేయండి



**రష్యా తరపున ఉక్రెయిన్‌పై యుద్ధం చేసేందుకు బరిలోకి దిగిన ఉత్తర కొరియా సైనికులకు వారి దేశం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందుతున్నాయి.**

రష్యా తరపున ఉక్రెయిన్‌పై యుద్ధం చేసేందుకు బరిలోకి దిగిన ఉత్తర కొరియా సైనికులకు వారి దేశం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందుతున్నాయి.దీనికి సంబంధించిన పత్రాలను ఇటీవల ఉక్రెయిన్ దళాలు స్వాధీనం చేసుకొని.. కొన్నింటిని 'రేడియో ఫ్రీ ఆసియా'కు చూపించాయి. తమ ప్రభుత్వం నుంచి వచ్చిన మౌఖిక ఆదేశాలను వారు పత్రాలపై రాసుకొన్నట్లు భావిస్తున్నారు. మిగతా 2లో

## ఎట్టకేలకు దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్ట్

**మార్షల్ లాను ప్రకటించి పీకల మీదికి తెచ్చుకున్న యూన్ సుక్ యోల్**

**ఈ తెల్లవారుజామున అరెస్ట్ చేసిన అధికారులు**

**అరెస్ట్ అయిన తొలి సిట్టింగ్ అధ్యక్షుడిగా యూన్ రికార్డు**



అభిశంసనకు గురైన కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టయ్యారు. గతేడాది డిసెంబర్ 3న మార్షల్ లా ప్రకటించి చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలపై మిగతా 2లో

## మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపిన మంత్రి పొన్నం



- హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన తెలిపారు.
- జాతర సందర్భంగా కొందరు పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు సరిగా చేయకుండా నిర్లక్ష్యం వహించారని పలువురు భక్తులు ఫిర్యాదు చేశారు.

హన్మకొండజిల్లా: హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన తెలిపారు. మిగతా 2లో

## టీజీ ఎప్‌సెట్ తేదీలు ఖరారు.. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు



**Telangana Council of Higher Education**
(A Statutory Body of the Government of Telangana)
Opp: Mahavir Hospital, Mahavir Marg, Masabtank, Hyderabad- 500028.
Ph : 040-35175435
Website: www.tgche.ac.in, E-mail: secretary@tgche.ac.in, secretarytgche@gmail.com

**PROF. SRIRAM VENKATESH**
**SECRETARY**

15th January 2025

**PRESS NOTE**

**Schedule of TG Common Entrance Tests-2025 (TG CETs-2025)**
For admissions into Professional Courses

Prof. V. Balakista Reddy, Chairman, TGCHE, the Competent Authority has announced the following dates for conduct of Computer Based Tests (CBTs) of TG Common Entrance Tests (TG CETs-2025) to be conducted for the academic year 2025-26 in the State of Telangana.

**Schedule of Computer Based Tests (CBTs)**

| S. No | Name of the CET | Course | Conducting University | Date(s) of Test |
|---|---|---|---|---|
| 1. | TG EAPCET | B.E, B.Tech, B.Pharm, B.Plg, Pharm-D | JNTUH | 29th & 30th April 2025 (Agriculture & Pharmacy) 2nd to 5th May 2025 (Engineering) |
| 2. | TG ECET | 2nd year lateral entry into B.E, B.Tech, B.Pharm | Osmania | 12th May 2025 |
| 3. | TG Ed.CET | B.Ed | Kakatiya | 1st June 2025 |
| 4. | TG LAWCET | 3 year and 5 year LLB | Osmania | 6th June 2025 |
| 5. | TG PGLCET | LLM | | |
| 6. | TG ICET | MBA & MCA | MGU | 8th & 9th June 2025 |
| 7. | TG PGECET | ME, M.Tech, M.Pharm M.Plg,M.Arch.&Pharm-D(PB) | JNTUH | 16th to 19th June 2025 |
| 8. | TG PECET | U.G.D.P.Ed & B.P.Ed | Palamuru | 11th to 14th June 2025 (Physical Efficiency & Skill Test) |

Detailed Notification containing schedule, eligibility to apply, registration fee payable etc., will be announced by the concerned CET Conveners in due course of time.

SECRETARY

To
All the Electronic & Print Media with a request to publish the same

తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది.

హైదరాబాద్ : తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. మిగతా 2లో

## అందుకే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిను రేవంత్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని మండిపడ్డారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రైతు కూలీలందరికీ అమలు చేయాలని మాజీమంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశానికి వర్చువల్ గా హాజరైన హరీష్ రావు.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ :ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రైతు కూలీలందరికీ అమలు చేయాలని మాజీమంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు. మిగతా 2లో

## రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన



- తీవ్రంగా గాయపడిన ఆఫీసు సిబ్బంది
- గుంటూరులోని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే , వైఎస్సార్‌సీపీ నేత నంబూరు శంకరరావు కార్యాలయంపై రాత్రి 7 గంటల సమయంలో కంభంపాడు గ్రామానికి చెందిన కొందరు విచక్షణారహితంగా దాడి చేశారు.
- ఒక్కసారిగా శంకరరావును, ఆయన కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ రెచ్చగొట్టే ప్రయుత్నం చేశారు.

గుంటూరు : గుంటూరులోని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే , మిగతా 2లో

## సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టా

**కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనది**

**కనుమ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, లోకేశ్**

**కనుమ పండుగను పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు.**

**కనుమ పండుగ మీ కుటుంబంలో సంతోషం నింపాలన్న చంద్రబాబు**

**పశువులను పూజించే పండుగ కనుమ అన్న లోకేశ్**

**కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేస్తున్నారు**

**వైసీపీ నేతలు బురదచల్లే కార్యక్రమాలు మానుకోవాలని హితవు**

**సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని వెల్లడి**

**ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యం వైపు చూస్తున్నాయని అన్నారు.**

**రాష్ట్రంలో సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని తెలిపారు.**

**ఏపీలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు.**

**రాష్ట్రంలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని స్పష్టీకరణ**

**జర్నలిస్ట్ గోపాల ప్రసాద్ మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం**

సీనియర్ పాత్రికేయులు గోశాల ప్రసాద్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా విడివిడిగా ప్రత్యేక ట్వీట్లు చేశారు. సీఎం చంద్రబాబు.. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా సేవలందించి సమాజ హితం కోసం పాటుపడిన గోశాల ప్రసాద్ విచారకరమని అన్నారు. అలాగే గత ప్రభుత్వ విధ్వంసకర పాలనపై దైర్యంగా గళమెత్తిన ప్రసాద్ లోతైన విశ్లేషణలతో తనదైన ముద్ర వేస్తూ ప్రజాపక్షాన పనిచేసారని కొనియాడారు. ఇక ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే నారాలోకేష్ స్పందిస్తూ.. గోశాల ప్రసాద్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని, నాలుగు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ అందరికీ సుపరిచితులని తెలిపారు. అలాగే టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన విశ్లేషణలతో గత ప్రభుత్వ విధ్వంస విధానాలను తీవ్రంగా నిరసించారని, ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి కృషిచేశారని కీర్తించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరకుంటూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఎక్స్ లో రాసుకొచ్చారు.



సీనియర్ పాత్రికేయులు గోశాల ప్రసాద్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా విడివిడిగా ప్రత్యేక ట్వీట్లు చేశారు. మిగతా 2లో

## మోహన్ భగవత్ టెర్రరిస్టులా మాట్లాడుతున్నారు



- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- అయోధ్య రామమందిర ప్రతిష్టాపన రోజే నిజమైన స్వాతంత్ర్యం పొందామని అన్నారు.
- దీంతో ఆయన వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## మంత్రి లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ

విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. కాగా.. గత రోజులుగా మంచు ఫ్యామిలీలో జరిగిన పరిణామాలు తీవ్ర రచ్చకు దారి తీసిన విషయం తెలిసిందే.

మోహన్ బాబు తనయులు మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది.



చిత్తూరు, : హీరో మంచు మనోజ్ బుధవారం నారావారిపల్లెకు చేరుకున్నారు. విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. కాగా.. గత రోజులుగా మంచు ఫ్యామిలీలో జరిగిన పరిణామాలు తీవ్ర రచ్చకు దారి తీసిన విషయం తెలిసిందే. మోహన్ బాబు తనయులు మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. నిన్నటి నుంచి మోహన్ బాబు కాలేజీ వద్ద, నారావారిపల్లె వరకు మిగతా 2లో

## అప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ గుర్తు చేసుకోవాలి



**దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

**ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.**

దిల్లీ: దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన మిగతా 2లో

### నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్..

## జాతికి అంకితం చేసిన మోదీ

భారత నౌకాదళ అమ్ములపొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి.

అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు.

ముంబయిలోని నేవల్ డాక్యార్డ్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు.



ముంబయి: భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. మిగతా 2లో

## చిన్న గ్రూపులుగానే దాడులు చేయండి

వీటితోపాటు వారి కుటుంబసభ్యుల ఫొటోలను గుర్తించారు. తాము చూసుకోవడానికి వీలుగా వాటిని తెచ్చుకొన్నట్లు భావిస్తున్నారు. న్యూయార్క్‌లో పనిచేసే కొరియా డెస్క్ డైరెక్టర్ లీ సియోంగ్‌మిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియా సైన్యంలో అంతర్గత పరిస్థితులను తెలిపే కీలక పత్రాలుగా అవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ పత్రాల్లో ఆ దేశానికి చెందిన 94వ బ్రిగేడ్ యుద్ధ అనుభవం, పాఠాలు ఉన్నాయి. పెద్దపెద్ద బృందాలుగా ఏర్పడి దాడులు చేయొద్దని వాటిల్లో స్పష్టంగా ఉంది. ఇద్దరు లేదా ముగ్గురు సైనికులు గ్రూప్‌గా ఏర్పడి ఆపరేషన్లు నిర్వహించాలని స్పష్టంగా ఉంది. ఇలా చేస్తే ప్రత్యర్థి శతఘ్ని దళాల ప్రభావం గణనీయంగా తగ్గిపోతుందని అందులో వివరించారు. పోరాటం జరుగుతున్న వేళ సహచరులు గాయపడినా పట్టించుకోవద్దని.. ముందుకే వెళ్లాలని వాటిల్లో ఉన్నాయి.బందీలుగా మారడం కంటే.. ఆత్మాహుతి దాడులను మార్గంగా ఎంచుకొంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనను ఉక్రెయిన్ స్పెషల్ ఆపరేషన్ ఫోర్స్ దళాలు బయటపెట్టాయి. కర్స్క్ రీజయన్‌లోని మంచు భూముల్లో ఆ దళాలు మృతదేహాల కోసం గాలిస్తున్నప్పుడు ఇలాంటి ఘటనలు చోటుచేసుకొంటున్నాయి. ఒకచోట దాదాపు డజను మంది ఉత్తర కొరియా సైనికుల మృతదేహాలు కనిపించాయి. ఉక్రెయిన్ దళాలు అక్కడికి వెళ్లి పరిశీలించగా.. వారిలో ఒకరు జీవించే ఉన్నట్లు గుర్తించారు. అతడు కీవ్ బలగాలు దగ్గరకు వచ్చినపుడు చేతిలోని గ్రనేడ్‌ను పేల్చుకొని ఆత్మహుతికి పాల్పడ్డాడు. రష్యా కోసం ఉక్రెయిన్ దళాలు ఏ స్థాయిలో పనిచేస్తున్నాయనే విషయాన్ని ఈ ఘటన చెబుతోంది.ఉ.కొరియా సైనికులు బందీలుగా మారకుండా చూసుకోవాలని స్పష్టంగా చెప్పి బ్రెయిన్ వాష్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఆత్మాహుతి దాడులు కీవ్‌కు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. ఆత్మహత్య చేసుకోవడం తమ దేశ సైనికులు చేసే పనే అని ఉ.కొరియా నుంచి 2022లో పారిపోయి వచ్చిన కిమ్ అనే యువకుడు వెల్లడించాడు. అతడు ఉత్తర కొరియా సైన్యం కోసం రష్యాలో దాదాపు ఏడేళ్లపాటు పనిచేశాడు. కుటుంబాలను వదిలివచ్చే యువకులంతా కిమ్ జోంగ్ ఉన్ కోసం ప్రాణాలు వదిలేందుకు సిద్ధపడినవారేనని అతడు ఓ ఆంగ్ల వార్తా సంస్థకు తెలిపాడు. అంతేకాదు.. యుద్ధ బందీలుగా దొరికిన వారిని ఉత్తర కొరియాలో ద్రోహులుగా చూస్తారు.

## ఎట్టకేలకు దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్ట్

బుధవారం అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. కొన్ని వారాలుగా ఆయన తన హిల్‌సైడ్ రెసిడెన్స్‌లో ప్రైవేటు సెక్యూరిటీని పెట్టుకుని నివసిస్తున్నారు. నేడు అక్కడే ఆయనను అరెస్ట్ చేసిన అధికారులు ఇంటి నుంచి భారీ భద్రత మధ్య తీసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాకెక్కాయి. ఈ తెల్లవారుజామున యాన్ ఇంటికి దాదాపు 3 వేల మందికిపైగా పోలీసులు, అవినీతి నిరోధక విచారణాధికారులు చేరుకున్నారు. ఈ క్రమంలో యాన్‌ను అదుపులోకి తీసుకోకుండా ఆయన మద్దతుదారులు నిలువరించే ప్రయత్నం చేశారు. యాన్‌ను అక్రమంగా అదుపులోకి తీసుకోవడంతోపాటు బహిరంగంగా అవమానిస్తున్నారంటూ అధికారులతో ఆయన లాయర్లు వాగ్వివాదానికి దిగారు. కాగా, అధికారంలో ఉన్న దక్షిణ కొరియా అధ్యక్షుడిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి.అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలలో ఒకటైన దక్షిణ కొరియాలో అధ్యక్షుడు యాన్ అకస్మాత్తుగా ప్రకటించిన మార్షల్ లా ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. దేశంలో రాజకీయ గందరగోళానికి గురిచేసింది. దీంతో డిసెంబర్ 14న చట్ట సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేసి పదవి నుంచి అభిశంసించారు.

## మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపిన మంత్రి పొన్నం

జాతర సందర్భంగా కొందరు పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు సరిగా చేయకుండా నిర్లక్ష్యం వహించారని పలువురు భక్తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని వీరభద్రస్వామి ఆలయ కమిటీ మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. దీంతో అలిగిన మంత్రి పోలీసు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఆలయ గెస్ట్‌హౌజ్ వద్ద నేలపై కూర్చొని అధికారుల తీరుపై నిరసన తెలిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలోనూ మోకాళ్లపై నిలబడి తన అసహనాన్ని వెల్లడించారు. కాగా,హైదరాబాద్ ఇంఛార్జ్‌గా మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ గతేడాది హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాల సందర్భంగా బల్కంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో అధికారులపై అలిగి గుడిలోనే బైఠాయించారు.తనకు, జీహెచ్‌ఎంసీ మేయర్‌కు ప్రోటోకాల్ పాటించలేదని అధికారులపై తన నిరసనను తెలిపారు. అనంతరం అధికారులు బుజ్జగించిన తర్వాత పొన్నం అలకవీడడం గమనార్హం. సొంత హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొత్తకొండ జాతరలోనూ తాజాగా పొన్నం అధికారులపై బహిరంగంగానే తన అసహనాన్ని తెలపడం చర్చనీయాంశమైంది.

## టీజీ ఎప్‌సెట్ తేదీలు ఖరారు..
## మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది.బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు.టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్‌ఎల్‌ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.ఈ ఏడాది తెలంగాణ కామన్ ఎంట్రన్స్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం(జనవరి15) ఒక ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 29, 30 న అగ్రికల్చర్, ఫార్మసీ మే 2 నుంచి 5వరకు ఇంజనీరింగ్, మే 12న ఈ సెట్, జూన్ 1న ఎడ్ సెట్,జూన్ 6న లా సెట్, పీజీ ఎల్.సెట్‌జూన్ 8,9 న ఐసెట్,జూన్ 16 నుంచి 19 వరకు పీజీ ఈసెట్,జూన్ 11 నుంచి 14 వరకు పీ సెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు జేఎన్‌టీయూ(హెచ్),ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలు కన్వీనర్లుగా వ్యవహరించనున్నాయి. పలు ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశానికి ఈ పరీక్షలు ప్రతి ఏటా నిర్వహిస్తారు.

## మోహన్ భగవత్
## టెర్రరిస్టులా మాట్లాడుతున్నారు

ఇటీవల మోహన్ భగవత్ ఓ సమావేశంలో మాట్లాడుతూ.. అయోధ్య రామమందిర ప్రతిష్టాపన రోజే నిజమైన స్వాతంత్ర్యం పొందామని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇందులో భాగంగా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందిస్తూ..మోహన్ భగవత్ టెర్రరిస్టులా మాట్లాడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరు చేస్తున్న దేశద్రోహ వ్యాఖ్యలను ప్రజలు గమనించాలని కోరారు. అలాగే బీజేపీ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎలాంటి పోరాటాలు చేయలేదని, అందుకే 1947 లో కాకుండా రామ్ మందిర్ కట్టినప్పుడు ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని మాట్లాడుతున్నారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర మండిపడ్డారు.

## రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన

వైఎస్సార్‌సీపీ నేత నంబూరు శంకరరావు కార్యాలయంపై రాత్రి 7 గంటల సమయంలో కంభంపాడు గ్రామానికి చెందిన కొందరు విచక్షణారహితంగా దాడి చేశారు. ఒక్కసారిగా శంకరరావును, ఆయన కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ రెచ్చగొట్టే ప్రయుత్నం చేశారు. కార్యాలయంలోనే ఉన్న కార్యకర్త నరేంద్రపై విచక్షణ రహితంగా కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కార్యాలయం ఆవరణలో ఉన్న ఫ్లెక్సీలను చించివేసి శంకరరావు , ఆయన సతీమణిపై దుర్భాషలాడుతూ తీవ్రంగా భయభ్రంతులకు గురిచేశారు.ఈ విషయమై శంకరరావు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తీవ్రంగా గాయపడిన నరేంద్రను గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. కావాలనే దాడులకు పాల్పడ్డారని ఇకపై ఇలాంటివి సహించేదే లేదన్నారు. ఇదిలా ఉండగా, పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో అధికారంలోకి రాకముందు నుంచి తెలుగుదేశం అరాచాకాలకు అడ్డు లేకుండాపోయింది. పెదకూరపాడు నియోజకవర్గ సీటు దక్కించుకున్న భాష్యం ప్రవీణ్ గెలిచిన తరువాత పెద్ద ఎత్తున , ఇసుక మాఫియా నడుపుతూ ప్రత్యర్థిపై దాడులకు పురిగొలుపుతున్నారు.

## అప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ గుర్తు చేసుకోవాలి



కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడించడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. దిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు. భాజపాను ఓడించడమే తమ లక్ష్యమన్నారు.తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. "ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన సమయంలో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట అవి భాజపాతో పోటీపడాలని..ఇతరులు కలగజేసుకోకూడదని నిర్ణయించాం. అదే విధంగా దిల్లీలో భాజపాను ఆప్ ఓడించగలదని నమ్ముతున్నాం కాబట్టి వారికి మద్దతివ్వాలనుకుంటున్నాం" అని అభిషేక్ పేర్కొన్నారు. ఇతర పార్టీ నేతలుసైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.లోక్‌సభ, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం పాలవ్వడంతో కూటమి నేతలకు కాంగ్రెస్‌పై విశ్వాసం సన్నగిల్లినట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ వారు అసహనం వ్యక్తంచేస్తున్నారు.

# సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టా



సీఎం చంద్రబాబు.. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా సేవలందించి సమాజ హితం కోసం పాటుపడిన గోశాల ప్రసాద్ విచారకరమని అన్నారు. అలాగే గత ప్రభుత్వ విధ్వంసకర పాలనపై ధైర్యంగా గళమెత్తిన ప్రసాద్ లోతైన విశ్లేషణలతో తనదైన ముద్ర వేస్తూ ప్రజాపక్షాన పనిచేసారని కొనియాడారు. ఇక ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే నారాలోకేష్ స్పందిస్తూ.. గోశాల ప్రసాద్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని, నాలుగు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ అందరికీ సుపరిచితులని తెలిపారు. అలాగే టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన విశ్లేషణలతో గత ప్రభుత్వ విధ్వంస విధానాలను తీవ్రంగా నిరసించారని, ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి కృషిచేశారని కీర్తించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరకుంటూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఎక్స్ లో రాసుకొచ్చారు.కనుమ పండుగను పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. "రాష్ట్ర ప్రజలందరికి కనుమ పండగ శుభాకాంక్షలు. కమ్మని విందుల కనుమ పండుగ మీ కుటుంబంలో సంతోషం నింపాలి. వ్యవసాయదారుల జీవితాలతో విడదీయరాని అనుబంధం పెనవేసుకొన్న పశు సంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని కనుమ పండుగ మనకు బోధిస్తుంది. కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనది. ఆ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కమారు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను" అని ట్వీట్ చేశారు. "తెలుగు ప్రజలందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు. అన్నదాతలకు అత్యంత ప్రీతిపాత్రమైనది కనుమ. రైతన్నలు ఏడాది పొడవునా తమ కష్టంలో పాలుపంచుకునే పశువులను పూజించే పండుగ కనుమ. మీ ఇల్లు ధాన్యరాశులతో నిండుగా, పాడిపంటలతో పచ్చగా, ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబసభ్యులంతా కలిసి గొప్పగా జరుపుకోవాలి. ఈ కనుమ పండుగ మీ అన్ని ప్రయత్నాలలో విజయాన్ని, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు" అని తెలిపారు.సీఎం చంద్రబాబు నారావారిపల్లెలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తమ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎక్కడైనా, ఎవరితోనైనా చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు. కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "సోషల్ మీడియాలో ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు. వైసీపీ హయాంలో రూ.9 వేల కోట్ల నిధులను అనవసరంగా విద్యుత్ కోసం కట్టబెట్టారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పుడు మాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తారా? అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన ప్రతి లెక్క పక్కాగా ఉంది. మేం నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యం వైపు చూస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని తెలిపారు. ఏపీలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రకృతి సాగుద్వారా ఆహార ఉత్పత్తులకు మంచి ధర వస్తుందని అన్నారు. టెక్నాలజీ ద్వారా... మనం తినే ఆహార నాణ్యతను తనిఖీ చేసుకునే అవకాశం వచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన బాగా పెరిగిందని, ఆహార అలవాట్లు వేగంగా మారిపోతున్నాయని అన్నారు. ప్రస్తుతం సాగు విధానంలో పెనుమార్పులు వస్తున్నా యని... చిరుధాన్యాలు, పండ్ల సాగు పెరుగుతోందని వివరించారు. చీడపీడల నుంచి పంటలను రక్షించుకునే పద్ధతులు మారాయని తెలిపారు. మామిడి పంట రక్షణకు ఆధునిక విధానాలు వచ్చాయని వెల్లడించారు. డ్రోన్ల ద్వారా చీడపీడలను గుర్తించే సాంకేతికత వచ్చిందని వివరించారు. రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ విధానాన్ని మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇక, పాల దిగుబడి పెరిగేలా చర్యలు తీసుకుంటామని, పశువులకు ఎక్కడికక్కడ షెడ్లు నిర్మిస్తామని, పశువుల మేత కోసం గడ్డి పెంచే క్షేత్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీలో మోసాలకు తావు లేకుండా టెక్నాలజీ వినియోగిస్తామని అన్నారు.

# అందుకే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారు

ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశానికి వర్చువల్ గా హాజరైన హరీష్ రావు.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే ఇందిరమ్మ రైతు భరోసా పథకానికి షరతులు విధించకుండా రైతు కూలీలందరికీ అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారుఅలాగే గుంట భూమీ ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం శోచనీయమని, రాష్ట్రంలో ఎకరంలోపు భూమి ఉన్న రైతులు 24,5700 మంది ఉన్నారని తెలిపారు. ఈ పథకంలో కోతలు లేకుండా రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అంతేగాక నియోజకవర్గానికి 3500 ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక ఎవరు చేస్తారో ప్రభుత్వం చెప్పాలని, గ్రామసభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై పూర్తికాని ఇళ్ళకు కూడా నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత కోరారు. ఇక ప్రభుత్వం అమలు చేయబోయే పథకాలు పేదలకు చేసేలా ఉండాలని, ఆ దిశగా ప్రభుత్వం విధివిధానాల రూపకల్పన చేయాలని హరీష్ రావు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిను రేవంత్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డికి బెయిల్ రావడం పట్ల హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయ ప్రేరేపిత కేసుల్లో తొందరపాటు పనిచేయదని తెలంగాణ డీజీపీ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. బెయిలబుల్ సెక్షన్స్‌లో అర్ధరాత్రి అరెస్టులు చేయడం దారుణమని హరీష్‌రావు ధ్వజమెత్తారు.

కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు..

ఇలాంటి కేసుల్లో నాయకులు చెబితే వినడం కాదు, చట్టాలకు లోబడి పని చేయాలని సూచించారు. బెయిలబుల్ కేసులని తెలిసి రాత్రంతా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. బెయిలబుల్ సెక్షన్లకు స్టేషన్ బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు అనేక సార్లు చెప్పిందని.. కానీ కావాలనే పండుగ పూట డెకాయిట్ నో, టెర్రరిస్ట్ నో అరెస్ట్ చేసినట్లుగా పెద్ద సంఖ్యలో పోలీసులు వెళ్లి అరెస్టు చేయడం దుర్మార్గమని విరుచుకుపడ్డారు. పొలిటికల్ మోటివ్ కేసుల్లో ఎలా వ్యవహరించాలో అనేదానిపై పోలీసులకు డైరెక్షన్ ఇవ్వాలని డీజీపీని కోరుతున్నానని అన్నారు. ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ పండుగ అని కూడా చూడకుండా అరెస్టులు చేయడం మానుకోవాలని సూచించారు. కౌశిక్ రెడ్డి మీద 28 కేసులు ఉన్నాయి. అరెస్టు చేయాలని అంటున్నారు. అసలు ఈ కేసులు ఎవరు పెట్టారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం రాకముందు కౌశిక్ రెడ్డి మీద ఒక్క కేసు కూడా లేదని గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది మీరు కాదా అని నిలదీశారు. 28 కేసులు మీరు పెట్టినవే కదా అని ప్రశ్నించారు. కలెక్టర్ ఆహ్వానం మేరకు కౌశిక్ రెడ్డి మీటింగ్‌కు వెళ్లారని... పిలవని పేరంటానికి ఆయన వెళ్లలేదని స్పష్టం చేశారు. మీటింగ్‌లో సభ్యుడిగా నువ్వే పార్టీ తరఫున మాట్లాడుతున్నావు అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను ప్రశ్నించాడు. ఇందులో తప్పేముందని హరీష్‌రావు అన్నారు.

రేవంత్ ప్రభుత్వానిది కక్ష సాధింపు.

ఒక కౌశిక్ రెడ్డి కాదు, ఈ రాష్ట్ర ప్రజలందరూ అడుగుతున్నారు. పార్టీ మారిన పదిమంది శాసనసభ్యులను ప్రతి ఒక్కరూ అడుగుతూనే ఉంటారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి, బీఆర్ఎస్ పార్టీ బట్టలిప్పుతా అని సంజయ్ అంటే ఎలా ఊరుకుంటారని నిలదీశారు. నువ్వే పార్టీ తరుపున మాట్లాడుతున్నావని సంజయ్‌ను అడిగారు. ఇలా ప్రశ్నించడంలో కౌశిక్ రెడ్డి తప్పేం లేదని అన్నారు. దీనికి మూడు కేసులు పెడతారా. ఒక సంఘటన మీద ముగ్గురు వేర్వేరు ఫిర్యాదులు తీసుకుని కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ కక్ష సాధింపు చర్యలకు ఇది నిదర్శనం కాదా? అని అడిగారు. ఒకే కేసులో మూడు ఎఫ్ఐఆర్‌లు పెట్టి, రాత్రంతా పోలీస్ స్టేషన్లో పెట్టడం కక్ష సాధింపే కదా అని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో రాజకీయ కుట్రలో భాగంగా పెట్టిన కేసులు ఇవని చెప్పారు. ఒక్కరోజైనా కౌశిక్ రెడ్డిని జైల్లో పెట్టాలనే పగా, ప్రతికారం, కుట్రతో చేసిన అరెస్టే తప్ప మరొకటి కాదని అన్నారు. న్యాయస్థానాల మీద తమకు నమ్మకం ఉందని... కౌశిక్ రెడ్డికి బెయిల్ ఇవ్వడం చాలా సంతోషమని చెప్పారు. ఇలాంటి చర్యలు ఇప్పటికైనా మానుకోవాలని డీజీపీని అప్పీల్ చేస్తున్నానని అన్నారు. పండుగ పూట పోలీసులను కూడా ఇబ్బందులు పెట్టడం, టెన్షన్ పెట్టడం సరికాదన్నారు. మీ కింది స్థాయి పోలీసులను, అధికారులను కూడా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చెప్పాడని ఈ రకంగా అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సంజయ్.. కౌశిక్ రెడ్డిని కూడా నెట్టారని ఆయనపై ఎందుకు కేసు నమోదు చేయలేదని హరీష్‌రావు ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం..

కౌశిక్ రెడ్డి మీదనే ఎందుకు కేసు నమోదు చేశారని నిలదీశారు. మీ పక్షపాత వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది పాలన పగా, ప్రతీకారంతోనే కొనసాగుతున్నదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, పోలీసులు చేయాల్సిన పని రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమని చెప్పారు. పోలీసులు తన పని తాను చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు వినియోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని.. 23శాతం క్రైమ్ రేట్ పెరిగిందని అన్నారు. %చీజ=దీ% రిపోర్టు ప్రకారం హైదరాబాద్ ఎల్లో జోన్‌లో ఉందని... ఇదే పద్ధతి కొనసాగితే హైదరాబాద్ రెడ్ జోన్‌లోకి వెళ్లే ప్రమాదముందని హెచ్చరించారు. తెలంగాణకు పెట్టుబడులు రాకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హోంమంత్రిగా కూడా ముఖ్యమంత్రినే ఉండి తన బాధ్యతలు నిర్వర్తించడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలు మానుకొని పరిపాలనపై దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. మంత్రులు, మీడియా ముందు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తానని బహిరంగంగా సంజయ్ ప్రకటించారని గుర్తుచేశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే సంజయ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే సంజయ్‌ను అనర్హుడిగా ప్రకటించే బాధ్యత స్పీకర్ మీద ఉందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఎలా అంటారని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాం..

చర్యలు తీసుకోవాల్సింది పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలపైన అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా సంజయ్‌ను తమ పార్టీలోకి తీసుకోవద్దని చెబుతున్నాడు కదా అన్నారు. ఇంతకంటే స్పీకర్‌కి ఆధారాలు ఏం కావాలన్నారు. స్పీకర్ తక్షణమే ఎమ్మెల్యే సంజయ్‌పై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపుల విషయంలో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని గుర్తుచేశారు. తెలంగాణ హైకోర్టులో అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉండటంతో ఆలస్యం అవుతుందని సుప్రీంకోర్టుకు వెళ్లామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చిందని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో తమకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామన్నారు. త్వరలోనే సుప్రీంకోర్టు నుంచి ఆదేశాలు వస్తాయని... న్యాయం నిలబడుతుందని స్పష్టం చేశారు. అనర్హత వేటు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పడుతుందని చెప్పారు. నిజాయితీ ఉంటే ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున గెలిచి సంజయ్ మాట్లాడాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# మంత్రి లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ

మంచు ఫ్యామిలీకీ సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఓవైపు మనోజ్, విష్ణు ఫ్లెక్సీలు వెలిశాయి. అయితే నిన్న రాత్రికి రాత్రి మంచు మనోజ్‌కు సంబంధించి ఫ్లెక్సీలను తొలగించేశారు.సుమారు వంద వరకు ఉన్న ఫ్లెక్సీలను తొలగించేశారు. ఈ క్రమంలో మనోజ్ కాలేజ్‌కు వస్తున్నారనే సమాచారంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం నుంచి మనోజ్ పర్యటన అత్యంత ఉత్కంఠను రేపుతోంది. అయితే మంచు మనోజ్ నేరుగా నారా వారిపల్లెకు చేరుకుని నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. మరోవైపు ఈరోజు ఉదయం నుంచి మోహన్ బాబు తిరుపతి కాలేజ్ వద్ద తీవ్ర ఉద్రిక్త చోటు చేసుకుంది. మోహన్ బాబు కాలేజ్‌కు మనోజ్ వస్తారన్న సమాచారంతో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే మంచు మోహన్ బాబు, విష్ణు కాలేజ్ వద్దే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.మరోవైపు మంచు మనోజ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. శాంతి భద్రతల దృష్ట్యా మోహన్ బాబు కాలేజీలోకి అనుమతి లేదని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. న్యాయస్థానంలో కేసు ఉన్న కారణంగా కాలేజీ ప్రాంగణంలోకి మనోజ్‌కు అనుమతి లేదని కోర్టు ఉత్తర్వులు మనోజ్‌కు పోలీసులు అందజేశారు. పోలీసులు నోటీసులు ఇవ్వడంతో కాలేజీలోకి వెళ్లకుండానే మనోజ్ నారావారీ పల్లెకు చేరుకున్నారు. లోకేష్‌తో భేటీ అనంతరం తిరిగి రంగంపేటలో జల్లికట్టు జరగనున్న ప్రాంతంకీ మనోజ్ వెళ్లనున్నారు.మరోవైపు మనోజ్ కాలేజ్‌లోకి రావొద్దంటూ మోహన్ బాబు ఇప్పటికే కోర్టులో ఇంజెక్షన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు పరిగణలోకి తీసుకుని అనుమతినిచ్చింది. దీంతో మనోజ్ కాలేజ్ వద్దకు వెళ్లిన సమయంలో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. కాలేజ్‌కు ఉన్న నాలుగు గేట్ల వద్దకు మనోజ్ వెళ్లి.. అక్కడి పోలీసులతో మాట్లాడారు. వారి వద్ద నుంచి సమాచారం తీసుకున్నారు. ఈ వ్యవహారం మొత్తాన్ని తన ప్రైవేటు సెక్యూరిటీ, కెమెరామెన్‌లతో వీడియో తీయించారు మనోజ్. మనోజ్ పాటు ఆయన భార్య మౌనిక కూడా కాలేజీ వద్దకు వెళ్లారు. అయితే కాలేజ్‌లోకి అనుమతి లేకపోవడంతో అక్కడి నుంచి నారావారిపల్లెకు వెళ్లిన మనోజ్.. భార్యతో కలిసి మంత్రి లోకేష్‌ను కలిశారు.తెలంగాణ తరఫున బలమైన వాదనలు వినిపించాలని అడ్వకేట్ జనరల్, సుప్రీంకోర్టు న్యాయవాది వైద్యనాథన్‌ను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీల ప్రతిపాదనకు సూచనప్రాయంగా ఒప్పుకున్నారని, నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగవద్దని మంత్రి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 811 టిఎంసిల నీటి కేటాయింపులు జరిగాయని, ఆ వాదనను తాము ఇప్పుడు ఏకీభవించడం లేదన్నారు. తెలంగాణలో నీటి లభ్యత, సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 811 టీఎంసీలు కేటాయించారని, అందులో మెజార్టీ టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఏపీలో జగన్మోహన్‌రెడ్డి తన అయిదేళ్ల పరిపాలన కాలంలో సాగునీటి రంగాన్ని పూర్తిగా అటకెక్కించడమే కాకుండా అంతర్రాష్ట్ర జల వివాదాలను జటిలం చేసి వెళ్లారు. అటు కర్ణాటక ఇటు తెలంగాణతో నెలకొన్న పరిష్కారం కాని వివాదాలు దురదృష్టం కొద్దీ కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమనే చుట్టుముడుతున్నాయి. ప్రస్తుతం విచారణ జరుపుతున్న కృష్ణ ట్రిబ్యునల్‌లో సమర్థవంతంగా వాదించేందుకు, అనువైన చర్యలు చేపట్టేందుకు తోడు అంతర్రాష్ట్ర జల వివాదాంశాలపై ఉన్నత స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించడం ఎంతైనా అవసరం. తుంగభద్ర జలాశయం పూడికతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి పోయిందని కర్ణాటక ప్రభుత్వం ఎగువ భాగంలో వరసబెట్టి రిజర్వాయర్లు నిర్మాణానికి తలపడుతోంది.

### నౌకాదళంలోకి ఐఎన్‌ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్..
# జాతికి అంకితం చేసిన మోదీ

ముంబయిలోని నేవల్ డాక్యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది.ఈసందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది" అని వివరించారు."సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు.

ఐఎన్ఎస్ సూరత్ : పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.

ఐఎన్ఎస్ నీలగిరి : పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు.

ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ : పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు

ఈ కేసులో తెలంగాణ హైకోర్టులో ఆయన వేసిన క్వాష్ పిటిషన్ తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే. దీంతో.. ఆయన హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ జనవరి 8వ తేదీన సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పీ వేశారు. అయితే అంతకు ముందే.. కేటీఆర్ గనుక సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలూ వినాలని తెలంగాణ ప్రభుత్వం ఏసీబీ తరఫున కేవియట్ పిటిషన్ వేసింది. దీంతో.. ఆ పిటిషన్‌పై ఇవాళ జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లె ధర్మాసనం ఇరువైపులా వాదనలు వింది.

### కేటీఆర్ తరుపున లాయర్ సుందరం వాదనలు

ఇది కక్ష సాధింపుతో ప్రభుత్వం పెట్టిన కేసు. తెలంగాణలో ప్రభుత్వం మారిన వెంటనే ఈ కేసు పెట్టారు. ఇది ప్రభుత్వ ప్రాజెక్ట్ అని చెప్పారు. ఈ కేసుకు అవినీతి నిరోధక చట్టం వర్తించదు. డబ్బు తీసుకున్నవారిని, హెచ్ఎండీఏను నిందితులుగా చేర్చలేదు అంటూ వాదనలు వినిపించారు.

### ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ..

ఈ కేసులో దర్యాప్తు జరగాలి. 24 గంటల్లో కేసు కొట్టేయాలని పిటిషన్ వేశారు. ఈ కేసు దర్యాప్తునకు గవర్నర్ కూడా అనుమతి ఇచ్చారు అని అన్నారు.

## అపరిచితుల ఫోన్ కాల్స్ తో జాగ్రత్తగా ఉండాలి




పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) :అపరిచితుల ఫోన్ కాల్స్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాపన్నపేట ఎఎస్ఐ సంగన్న పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేట మార్కెట్ లో



సైబర్ క్రైమ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుర్తు తెలియని వ్యక్తుల కు చరవాణి ఇవ్వకూడదని,ఓటీపీ నెంబర్ చెప్పవద్దని అన్నారు.ఆన్ లైన్ మోసాలు ఎక్కువ జరుగుతున్నాయని,డబ్బుల కోసం మొబైల్ లో గుర్తు తెలియని లింకు లు ఓపెన్ చేయవద్దన్నారు.ఈసందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకటపతి,కానిస్టేబుల్ నాను సింగ్,మల్లేశం తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం




వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగేం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా తల్వార్ శివాజీ సేన ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్స్ లో గెలుపొందిన విజేతలకు బుధవారం మాజీ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ సౌజన్యంతో మొదటి బహుమతి సాధించిన తల్వార్ శివాజీ సేన టీం కు 5000 రూపాయల నగదు ప్రోత్సాహంతో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతి సాధించిన టీ లింగస్వామి టీంకు 3000 వేల రూపాయల నగదు తో పాటు షీల్డ్ ను వారు అందించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కే భాస్కర్, జి బన్నీ తో పాటు గ్రామ యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియుల విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) : భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)బలమైన విప్లవ కార్మికో ద్యమ నిర్మాణం,విస్తరణ కై జనవరి 18న కొత్తగూడెం లో నిర్వహించే ఐ ఎఫ్ టి యు ల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ గోదావరిఖని గంగా నగర్ లోని లారీల అడ్డ వద్ద.లైన్ లారీ డ్రైవర్ కార్మికుల తో పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటోమోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రవి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణకై ఉద్యమించాలని, ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ విధానాలను ప్రతిఘటించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.జనవరి 18న కొత్తగూడెం లో నిర్వహించే ఐ ఎఫ్ టి యు ల విలీన సభ,ర్యాలీకి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ఎం మహిపాల్,అసంపల్లి సతీష్, గజ్జల వెంకటి,జనగాం రాజన్న,ఆకుల సురేష్, ఎస్ సత్యనారాయణ,దివాకర్, అనీల్ దుబ్బ రాజయ్య,ఏనుగంటి సతీష్ (లడ్డు)తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ 31వ డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): గోదావరిఖని లోని 31వ డివిజన్ శివాజీనగర్ యాదవ సంఘం వెనకాల గత రెండు సంవత్సరాల నుండి డ్రైనేజీ కుండి కుంగిపోవడం ద్వారా మలమూత్రలు వచ్చి స్థానికంగా ఉన్న నివాసం ఉండే పెద్దలు, పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతూ రోగాల బారిన పడుతున్నారు అనేక మార్లు అధికారులకు, కమిషనర్ కార్పొరేటర్ గారికి తెలియజేసిన పట్టించుకోకపోవడం వాళ్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నాము.వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను డివిజన్ ప్రజలు,31 వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు నామతాబాద్ కిరణ్ జి నాయకులు డిమాండ్ చేయడం జరిగింది.

## ఉప్పర్లపల్లిలో భక్తి శ్రద్ధల తో మౌలాలి స్వామి ఉరుసు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే ఉప్పర్లపల్లి గ్రామంలో బుధవారం మౌలాలి స్వామి ఉరుసు భక్తి శ్రద్ధల తో ఘనంగా జరిగింది. గ్రామంలోనే ప్రజలందరూ మౌలాలి స్వామి దర్గా కు వెళ్లి పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మౌలాలి స్వామి ను గుర్రం పై గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలాలి స్వామికి ప్రతి ఇంటి వద్ద పూజలు నిర్వహించారు. ఉప్పర్లపల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఉరుసులో పాల్గొని మౌలాలి స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రామాంజనేయులు, బోడబండ దేవస్థానం కమిటీ చైర్మన్ అప్ప వేణు, మాజీ సర్పంచ్ శ్రీనివాస గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి, అలాగే సురేంద్ర నాథ్ రెడ్డి, అప్ప వెంకటేశు, నీలా ప్రసాదు, నీలా మనోహర్, భాస్కర్, విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, వీఆర్వో రాజేశ్వరి, వీఆర్ఏ రమేష్, తదితరులు మౌలాలి స్వామి దర్గా ను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా జొన్నగిరి ఎస్సై ఆర్. జయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## పగిడిరాయిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు....

### పగిడిరాయి గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారుడు బోడబండ హనుమంతు.....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని పగిడిరాయి గ్రామంలో ఈనెల 21, 22 తేదీలలో జరుగుతున్న గ్రామ దేవత ల దేవర ఉత్సవాలు సందర్భంగా బుధవారము గ్రామ పంచాయతీ వారు ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలో ఎలాంటి పారిశుధ్య సమస్య ఏర్పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా గ్రామ చివరలోనే డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను జెసిపి యంత్రాలు ద్వారా బయటికి తీసి వేస్తున్నారు. ఇప్పటికే డంప్ యార్డ్ లో ఉండే చెత్తను కూడా వేరే ప్రాంతానికి తరలించడం జరిగింది. గ్రామంలో ఉండే డ్రైనేజీల లో కూడా ఏలాంటి చెత్త చదరం లేకుండా ఇప్పటికే డ్రైనేజీలను క్లీన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సలహాదారుడు బోడి బండ హనుమంతు, పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్ లు మాట్లాడుతూ దేవర ఉత్సవాలలో వేలాదిమంది భక్తులు పాల్గొంటారని, అందువల్ల పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు భాగంగా ఇప్పటికే గ్రామంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేయించినట్లు వారు తెలిపారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని రామలింగాయపల్లెలో గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు నబి రసూల్ బహుమతులను ప్రధానం చేశారు. రామలింగయ్య పల్లి గ్రామంలో మహిళల చేత సంక్రాంతి ముగ్గుల పోటీలను మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు, వ్యవసాయ కార్మిక



సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నబినసూల్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీ నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ ఆసక్తిగా తిలకించారు. ప్రథమ బహుమతి మిక్సీని దీప కు, రెండవ బహుమతి ఇడ్లీ కుక్కర్ ను సుమిత్ర కు, మూడో బహుమతి కూలింగ్ వాటర్ క్యాన్ రాజేశ్వరి కు, నాలుగో బహుమతి మహిమ, ఐదో బహుమతి మహేశ్వరి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి, రాధమ్మ ,ఝాన్సీ, వీఆర్ఏ సూర్యనారాయణ, నబి సాహెబ్ ఎద్దులపల్లి పులికొండ తదితులుపాల్గొన్నారు.

## నేడు ముల్లంగి జన్మదిన వేడుకలు

**బంధువులు, మిత్రుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోనున్న ముల్లంగి**



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర శుభోదయం న్యూస్ (తోటల చెరువుపల్లి): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం తోటల చెరువుపల్లి గ్రామ వైసిపి యువ నాయకులు ఎస్ ఆర్ ఎమ్ అధినేత ముల్లంగి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు నేడు తన స్వగ్రామం తోటలచెరువు పల్లి లో బంధువులు, మిత్రుల ఆధ్వర్యంలో జరుగునని ముల్లంగి మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ముల్లంగి శ్రేయోభిలాషులు, బంధువులు, స్నేహితులు పాల్గొంటారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేసిన ముల్లంగి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం తోటలచెరువు పల్లి వైసీపీ యువ నాయకులు ఎస్ ఆర్ ఎమ్ అధినేత ముల్లంగి శ్రీనివాసులు సంక్రాంతి పండుగ సందర్భంగా తన తల్లి స్వర్గీయ ముల్లంగి కనకమ్మ జ్ఞాపకార్థం పలువురికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి వేడుకలు తన పుట్టి పెరిగిన తోటల



చెరువుపల్లి గ్రామంలో గ్రామస్తులతో కలిసి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో తన సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృత పరిచే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేర్నంపాటి మౌలాలి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దాసరి ఓబయ్య, కొమ్మాలపాటి కొండలరావు, షేక్ చిన్న మౌలాలి, పిడుగురామయ్య, రామలక్ష్మణ, వీఆర్వో చెన్నకేశవులు, సుంకే నరసింహారావు, కచ్చెట్టి వర నారాయణ, షేక్ మునాఫ్, వల్లం రాఘవులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): సంక్రాంతి సంబరాలను



పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద ఆర్యవైశ్య సోదరీ సోదరీమణుల



ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆటపాటలతో అలరించిన ఆర్యవైశ్య



మహిళలుసంక్రాంతి సంబరాలలో భాగంగా ఆర్యవైశ్య మహిళలు వివిధ రకాల ఆట పాటలతో అలరించారు. ముఖ్యంగా ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, చిన్నపిల్లల మ్యూజికల్ చైర్స్ ఆటలతో సందడి సందడిగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు, దర్శి మస్తాన్ రావు, కోట నరసింహారావు, మెంటా నరసింహారావు, ృష్ణయ్య, పలువురు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య మహిళలు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): సంక్రాంతి సందర్భంగా పామూరు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పట్టణ ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ,ఆటల పోటీలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు, భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం గారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కనిగిరి, రిపోర్టర్, జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ గారి ఆదేశాలనుసారం ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ రావినూతల కోటయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ పామూరు మండలం కో కన్వీనర్ రాచూరి ప్రకాశం మాదిగ, పామూరు మండలం గౌరవ అధ్యక్షులు బంక యోబు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అనారోగ్యంతో మరణించిన సీనియర్ రాజకీయ నాయకులు,మాదిగ జాతికి ఎన్నో సేవలు అందించిన నాయకులు మాజీ ఎంపీ మంద జగన్నాథం గారి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు.

# కాపు - బలిజ సోదరులకు వెన్నంటి ఉంటా :

### ఎమ్మెల్యే నాగేశ్వర రావు
### అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ



లింగసముద్రం, మండలం రిపోర్టర్ - సురేష్ (శుభోదయం న్యూస్): కాపు,బలిజ సోదరులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, అదేవిధంగా ఆ వర్గీయులకు ఒక కుటుంబ సభ్యునిగా వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు. సంక్రాంతి సంబరాలను పురష్కరించుకొని మండల కేంద్రం అయిన లింగసముద్రం గ్రామంలోని బలిజపాలెం నందు కీర్తిశేషులు అడపా. వెంకయ్య - పుల్లమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని బలిజపాలెం గ్రామం లోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్ద మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు బలిజపాలెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వర రావుకు గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద బలిజపాలెం గ్రామస్తులు, స్థానిక టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్లబండిపై ఎమ్మెల్యే నాగేశ్వర రావును ఊరేగిస్తూ,హరిదాసు కీర్తనలు మధ్య, గ్రామస్తుల హర్షధ్వానాల మధ్య ఆయనను శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్దకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు.అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మాటూరి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.లింగ సముద్రం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ చూపాలని,బలిజపాలెం



గ్రామంలో గతంలో మూత బడిన ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాపు బలిజ సామాజిక వర్గానికి చెందిన సోదరుల సహకారం మరువ లేనిదని అన్నారు. తెలుగు దేశం, జన సేన, బీజేపీ పార్టీలు ఉమ్మడి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లడంతో గత ఐదేళ్ల పాలనలో అక్రమాలకు పాల్పడిన వైకాపా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పి ఉమ్మడి కూటమి ప్రభుత్వానికి ఏకంగా 164 సీట్లను అందించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైకాపా నాయకులు అక్రమంగా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని ఏ విధంగా అన్యాక్రాంతానికి పాల్పడ్డారో లింగసముద్రం ప్రభుత్వ లైబ్రరీ భవనం ఉదంతాన్ని పరిశీలించి నట్లయితే అందరికీ అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.లింగసముద్రం గ్రామంలో ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే సమయంలో వైకాపా హయాంలో అక్రమంగా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని దర్జాగా ఉన్న నేతలను ఉపేక్షించేది లేదని, ఈ విషయంలో ప్రభుత్వం, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఎమ్మెల్యే నాగేశ్వర రావు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వర రావు ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన వేముల పార్వతి కి రూ.10,116 లు, ద్వితీయ బహుమతి పొందిన మైల రమా దేవికి రూ..7,116లు, తృతీయ బహుమతి పొందిన మాటూరి రజితకు రూ.5,116 అంద జేశారు.ఈ పోటీలలో విజేతలకు బహుమతులను శ్రీమతి అండ్ శ్రీ అడపా పుల్లమ్మ - వెంకయ్యల కుమారుడు,మొగిలిచర్ల సొసైటి మాజీ చైర్మన్ అడపా వెంకట్రావు బహుకరించారు. కన్సోలేషన్ బహుమతి పొందిన వెన్నపూస.లక్ష్మీ రేఖకు మహేంద్ర ట్రాక్టర్స్, ఒంగోలు నిర్వాహకులు తోట లక్ష్మీ నారాయణ అంద జేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వర రావును బలిజపాలెం గ్రామస్తులు, యువకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే నాగేశ్వర రావుకు గ్రామస్తుల సన్మానం చేసిన అనంతరం గతంలో ప్రభుత్వ శాఖల్లో వివిధ హోదాలలో పని చేసి పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులకు, గత కొంత కాలం నుంచి బలిజ పాలెం గ్రామానికి వివిధ రకాలుగా భూరి విరాళాలు అందజేసిన ఆయా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాగేశ్వర రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగ సముద్రం మండల పరిషత్ మాజీ వైస్ ఎం.పి.పి వంకాయలపాటి.మాల్యాద్రి, మొగిలిచర్ల సింగిల్ విండో మాజీ చైర్మన్ అడపా వెంకట్రావు, లింగసముద్రం మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, లింగసముద్రం మాజీ ఎం.పి.టి.సి బింకం. శేషయ్య, జనసేన పార్టీ కందుకూరు నియోజకవర్గ ఐటి విభాగం కో ఆర్డినేటర్ బింకం నరేంద్ర, లింగ సముద్రం మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, లింగసముద్రం మండల టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు అడపా నరసయ్య నాయుడు, లింగసముద్రం గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యులు నాయుడు వెంకట రత్తయ్య, లింగసముద్రం గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు ఉమ్మడి శెట్టి. రాధాకృష్ణ, ముత్తుం గిరి బాలాజీ, మామిడేల లక్ష్మీ దేవి లతో పాటు వందలాది మంది గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా బలిజపాలెం గ్రామంలో మూడు రోజుల పాటు డ్యాన్స్ బేబీ డ్యాన్స్, పాట కచ్చేరి, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## బహుమతులు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ యారవ




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆక్సిజన్ సిటీ నందు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## వెలుగొండ జలాల సాధన సదస్సుకు తరలి రండి
## కరపత్రాన్ని ఆవిష్కరించిన పి.సి.కేశవరావు



కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాదరావు, (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో వెలుగొండ జలాల సాధన సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కువ ఫ్లోరైడ్ ఉన్న 15 జిల్లాలలో ప్రకాశం 14వ దని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో 1.5 నుంచి ఏడు పిపిఎం వరకు ఫ్లోరైడ్ ఉండటం కారణంగా ఎముకలు, నరాలు, కీళ్లు, కిడ్నీలు తదితర వ్యాధుల బారిన పడి ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. కోట్లు ఖర్చు చేసి నిర్మాణం చేపట్టిన మంచినీటి పథకాలలో నిర్మాణ లోపాల వలన మరియు నిర్వహణ లోపం కారణంగా ప్రజలకు నీరు ఇవ్వలేని స్థితిలో ఉన్నాయన్నారు. పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం గిద్దలూరు ఎర్రగొండపాలెం దర్శి కందుకూరు కనిగిరి నియోజకవర్గాలలో ప్రజలకు వెలుగొండ నుంచి సురక్షిత జలాలు అందించేందుకు 1290 కోట్లతో నీటి పథకం మంజూరు కాగా 73 కోట్లతో గొట్టి పడియ వద్ద నీటి శుద్ధి కేంద్రం పనులు పూర్తి చేశారని మిగిలిన చోట్ల నిధుల కొరతతో పనులు నిలిచిపోయాయి అన్నారు. కొన్నిచోట్ల పథకాలు రద్దు కావడం జరిగిందన్నారు. ఇదే పథకాన్ని 2500 కోట్ల ప్రతిపాదనను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించడం జరిగిందని అన్నారు. పశ్చిమ ప్రాంతంలో నీటి సమస్య పరిష్కారానికి జలజీవన్ పథకం కు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రకాశం ప్రజల నీటి కష్టాలు తొలగేలా నిధులు మంజూరు చేయించేలా పాలకులు చొరవ చూపాలని లేకపోతే రాబోవు కాలంలో ప్రజా ఉద్యమాలను ఉధృతంగా చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈనెల 23న కనిగిరిలో వెలుగొండ జలాల సాధన భారీ సదస్సుకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు పి నరేంద్ర ,ఎస్.కె బషీర, కే లక్ష్మీ ప్రసన్న, కే వెంకటమ్మ,వి చెన్నకేశవులు, ఎస్.కె టోపీవలి, నాగరాజు, వి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా సంక్రాంతి సందడి





రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మండల వ్యాప్తంగా సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవడంతో ప్రతి ఇంటా సంక్రాంతి సందడి నెలకొంది. భోగి రోజు తెల్లవారుజాముననే ఇళ్ల ముందు పాత సామాగ్రితో భోగి మంటలు వేసి సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలికారు. తమ జీవితాల్లో చీకటి తొలగించి, వెలుగు ప్రసాదించాలని కోరుకుంటూ ఉత్సాహంగా పిల్లలు, పెద్దలు, మహిళలు భోగి మంటలు వేశారు. సోమవారం సంక్రాంతి రోజున సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ఆలయాల్లో దేవతామూర్తులకు పొంగలి నైవేద్యం సమర్పించారు. మహిళలు ఇళ్ల లోగిళ్ల ముందు రంగులతో రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పేర్చి పండుగకు సంప్రదాయ కళ తీసుకువచ్చారు. రెంటచింతలలోని ఉట్ల స్తంభాల సెంటర్, అంకమ్మ నగర్, వడ్డెర బావి సెంటర్లలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కనుమ పండుగ రోజున పశు సంపదకు ప్రాధాన్యతనిస్తూ రైతులు తమ పశువులకు పసుపు, కుంకుమలు పూసి ఆరాధించారు. పట్నం నుంచి వచ్చిన బంధుమిత్రులు ఘుమ ఘుమలాడే సంక్రాంతి వంటకాల రుచులను తనివితీరా ఆస్వాదించారు.

## బీజేపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ను సన్మానించిన జనసేన నాయకులు



తనకల్లు, మండలం రిపోర్టర్, రవీంద్ర (శుభోదయం న్యూస్): స్వర్గీయ మాజీ భారత ప్రధాని శ్రీ ఆటల్ బిహారీ వాజపేయి గారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కదిరి పట్టణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన విజేతలకు బహుమతులు ప్రధానం చెయ్యడానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు శ్రీ . లక్ష్మణ్ గారు.వీరికి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి గుడి వద్ద సాదరస్వాగతం పలికి సన్మానించిన జనసేన పార్టీ ఇన్చార్జి భైరవ ప్రసాద్ ,నాయకులు బ్లూమూన్ శివశంకర్, టౌన్ అధ్యక్షులు చలపతి, చిన్నపరెడ్డి,రవికుమార్ , లక్ష్మణ్, కిన్నెర మహేష్, అంజిబాబు, చక్కా రమణ, రాజేంద్ర ప్రసాద్, ప్రతాప్,గంగరాజు, రాజా రమణ, దినేష్ తదితరులు మరియూ బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యోగుల సమైక్య (ఎంఈఎఫ్) క్యాలెండర్ ఆవిష్కరణ





కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): మాదిగ ఉద్యోగుల సమాఖ్య కనిగిరి నియోజకవర్గ సమావేశము నియోజకవర్గ అధ్యక్షుడు ముప్పవరపు ప్రేమ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కత్తి ఐజక్ గారు హాజరైనారుఈ కార్యక్రమంలో ఉద్యోగుల సభ్యత్వం నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. ఈ క్యార్యక్రమంలో ఎం ఈఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు వి.రమేష్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శేషయ్యగారు వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి మోషేగారు అదనపు ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు గారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు' నేల పాటి రాజు మాదిగ కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ కోటయ్యగారు కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ కో ఇంచార్జ్ జేపీ రాజు మాదిగ కనిగిరి నియోజకవర్గ మాదిగ జర్నలిస్ట్ ఫారం ఇంచార్జ్ తాతపూడి శ్యామ్ మాదిగ ఎంఈఎఫ్ నాయకులు రమేష్ గారు సుమన్ గారు కిరణ్ రాజ్ కుమార్ గారు యశ్వంత్ పాల్ గారు రూబేన్ గారు ఏలియాగారు వెలిగండ్ల మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు పల్లె పోగు యోహాన్ మాదిగ మన్నేపల్లి మనోహర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుమ్మరకుంట డేవిడ్ మాదిగ కనిగిరి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపాల్ మాదిగ పిసీ పల్లి మండల ప్రధాన కార్యదర్శి గంగవరపు రోజెస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

## ఏఎంసి చైర్మన్ యారవను సన్మానించిన డివి మనోహర్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): పట్టణంలోని ఆక్సిజన్ సిటీ నందు జరిగిన సంక్రాంతి సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించి ఆటపాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసిన కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులను సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్ శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ సిటీలో సందడి సందడిగా జరిగిన సంక్రాంతి సంబరాలు

### 2500 మందికి పైగా పట్టణ ప్రజలు హాజరు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్ డివి మనోహర్ ఆధ్వర్యంలో కందుకూరు రోడ్డులోని ఆక్సిజన్ సిటీ నందు సంక్రాంతి సంబరాలు సందడి సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పిల్లలు, మహిళలు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి సంబరాలు ఆనందంగా జరుపుకున్నారు.అలరించిన కోలాటం, మ్యూజికల్ చైర్స్, పాటకచేరి కార్యక్రమాలుసంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆక్సిజన్ సిటీలో నిర్వహించిన కోలాటం, మ్యూజికల్ చైర్స్, పాటకచేరి, స్లో సైకిల్, స్పీడ్ సైకిల్,గాలిపటాలు, ముగ్గుల పోటీలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా డివి మనోహర్ కుమార్తె డివి మౌనిక నిర్వహిస్తున్న ఆరోగ్య న్యూట్రిమిక్స్ పై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కల్తీ లేని, కెమికల్స్ వినియోగం లేని ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పామూరు మాజీ సర్పంచ్, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలను ప్రతి సంవత్సరం పట్టణ ప్రజలతో కలిసి జరుపుకోవడం సంతోషం గా ఉందని అన్నారు. భారీ స్థాయిలో మహిళలు పిల్లలు పాల్గొనడం వలన ఈ కార్యక్రమంమరింత కలర్ ఫుల్ గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యార వ శ్రీనివాసులు, డివీ మనోహర్, మెంటా నరసింహారావు, బొల్లా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, నీరు కట్టు నాయబ్ రసూల్ ,పిడుగు శ్రీనివాసులు, వరి కూటి హనుమంతరావు, చిరంజీవి, చిట్టిబాబు, సరాబు చంద్ర, నాగరాజు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం వందేమాతరం టీం సభ్యులు



తనకల్లు, మండల రిపోర్టర్, రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం పరిధిలోని మారప్ప గారి పల్లి కి చెందిన చాకలి వెంకటరమణ అనే వ్యక్తి రెండు నెలల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగాలేవని కొంతమంది చాకలి వెంకటరమణ స్నేహితులు వందేమాతరం టీం సభ్యుల దృష్టికి తీసుకుపోగా వారు వెంటనే స్పందించి వందేమాతరం టీం తరఫున వారి కుటుంబా ఖర్చులకి గాను రూ,25 వేలును ఆ బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు,వందేమాతరం టీం సభ్యులు పాల్గొన్నారు.

## బహుమతులు అందజేసిన ఈవో అరవింద్ రెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు పంచాయతీ పరిధిలోని గోపాలపురంలో సంక్రాంతి సంబరాలు కె.ఆర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన పామూరు గ్రామపంచాయతీ కార్యదర్శి జివి అరవిందరెడ్డి. ఈ కార్యక్రమంలో కె ఆర్ యూత్ ఫోర్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి




బిట్రగుంట: (శుభోదయం న్యూస్): బోగోలు మండలం జక్కేపల్లి గూడూరుకు చెందిన పేరంకిష్టమ్మ (56) పురుగుల మందు తాగి మంగళవారం రాత్రి 11:15 ప్రాంతంలో నెల్లూరులోని అపోలో వైద్యశాలలో మరణించినట్లు ఆమేరకు ఆమెభర్త పేరం రఘురామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనిబుధవారం బిట్రగుంటఎస్సై భోజ్యానాయక్ తెలిపారు. పోలీసులకథనంమేరకుకిష్టమ్మ గతఐదు సంవత్సరాలనుండికడుపునొప్పితోబాధపడుతుందని, మంగళవారం సంక్రాంతిపండుగకుఇంటికివచ్చిన కొడుకులు,కోడళ్ళతో తనఆరోగ్య సమస్యలుచెప్పి ఈభాధనుబరాయించడంకంటే చనిపోవడంమేలని వాపోయిందన్నారు. అదేక్రమంలోఅదేరోజు పురుగులమందు తాగిందని వెంటనేకుటుంబసభ్యులువైద్యంకోసం నెల్లూరుఅపోలోవైద్యశాలలోచేర్పించగా చికిత్సపొందుతూ మరణించిందనితెలిపారు.

## బి ప్రేమ్ కుమార్, రాచూరి ఏలియాల ఏకగ్రీవ ఎన్నిక



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సమావేశం స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో కన్వీనర్ బి ప్రేమ్ కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కత్తి ఇసాక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో



నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నియోజకవర్గ అధ్యక్షులుగా టీచర్ బి ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా వెల్ఫేర్ సెక్రటరీ రాచూరి ఏలియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వార్డెన్ బి కిరణ్ కోశాధికారిగా టీచర్ కె అబ్రహం ఉపాధ్యక్షులు గా సుమన్ శాస్త్రి యిర్మీయా కార్యదర్శి గా సల్మాన్ తదితరులు వారిని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేపించటం జరిగింది ఈ కమిటీ ఎం ఈ ఎఫ్ బలోపేతం చేయటానికి కృషి చేయాలనీ అదే విధంగా ఎమ్మార్పియస్ ఉద్యమానికి సహకారం అందిస్తామని తెలియజేసారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం స్వీకరించిన చంద్ర చంద్రను అభినందించిన కాకర్ల



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): (వరికుంటపాడు) : ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు మండల కన్వీనర్ ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చంద్ర మధుసూదన్ రావు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సభ్యత్వ నమోదు భారీ స్థాయిలో నమోదు కావడం జరిగిందని అలాగే శాశ్వత సభ్యత్వాలు కూడా అదే స్థాయిలో జరుగుతున్నట్లు అన్నారు. శాశ్వత సభ్యత్వం స్వీకరించిన టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ను కాకర్ల అభినందించారు.

## అభ్యుదయ సమితి ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): బొమ్మిరెడ్డిపల్లి గ్రామ అభ్యుదయ సమితి ఆధ్వర్యంలో దివంగత ఉపాధ్యాయుడు శ్రీ మారెళ్ళ ప్రసాదరావు గారి పేరు మీదుగా మారెళ్ళ ప్రసాదరావు ప్రతిభా పురస్కారము ఏర్పాటు చేసారు.గత సంవత్సరము 10వ తరగతిలో 500 మార్కులు పైన వచ్చిన విద్యార్థులకు మెడల్స్ మరియు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు .వీరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గార్లపేటకు చెందిన కడియాల జోష్నాకు పదివేల రూపాయలు తూము ప్రియాంక ,తూము సుస్మిత, లోకి రెడ్డి శ్రీజ, బొల్లా దివ్యలకు 5000 రూపాయలు నగదు ప్రోత్సాఖాలు అందజేసారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గార్లపేట గణిత ఉపాధ్యాయుడు శ్రీరామ్ మురళి పాల్గొన్నారు. శ్రీరామ్ మురళి మాట్లాడుతూ నగదు ప్రోత్సాహఖాలు, మెడల్స్ పొందిన విద్యార్థిని విద్యార్థులందరినీ అభినందించారు.ప్రస్తుతము పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వీరి స్ఫూర్తితో ప్రేరణ చెంది,వచ్చే సంవత్సరము మంచి మార్కులు పొంది



మీరు కూడా మెడల్స్, నగదు ప్రోత్సాహకాలు పొందాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అభ్యుదయ సమితి నాయకులందరినీ పేరుపేరునా కొనియాడారు. గోమతి స్కూల్ కరస్పాండెంట్ ఈ కార్యక్రమంలో బాలు ప్రసాద్ రెడ్డి ఎం హెచ్ ఆర్ డైరెక్టర్ శ్రీ పాలూరి వరుణ్ కుమార్ రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి గ్రామ అభ్యుదయ సమితి అధ్యక్షులు శ్రీ బొల్లా సురేష్ , పాలూరి హరిప్రసాద్ రెడ్డి ,రాయవరపు మాధవరావు, మరియు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు. అభ్యుదయ సమితి నాయకులు ముఖ్య అతిథి శ్రీరాం మురళి గారిని మరియు అతిధులందరినీ ఘనంగా శాలువ, మెమెంటోలతో సన్మానించారు.

## కళాకారులను గౌరవించడం మన బాధ్యత : అబ్దుల్ గఫార్



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కళాకారులను గౌరవించడం మన బాధ్యత అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా కనిగిరి ఇందిరా కాలనీలో శ్రీ వెంకటేశ్వర కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన చింతామణి నాటకోత్సవం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాకారులను, కళలను బ్రతికించేందుకు కళాకారులు పడే తపన చాలా గొప్పదని, ప్రస్తుతం ప్రజలు టీవీలకు, సినిమాలకే పరిమితమై ఉన్నారని ప్రజలు కళాకారులకు సహకారం అందివాలని అన్నారు. ఈ సందర్భంగా కళాకారులందరినీ శాలవాలతో సత్కరించి గౌరవించారు .ఈ కార్యక్రమంలో చిన్ని గారి కొండలరావు, బోరింగ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా కొండారెడ్డి కాలనీలో పట్టాభి సీతారాములు, అంగరంగ వైభవంగా గ్రామోత్సవం



పెద్ద దోర్నాల, (శుభోదయం న్యూస్) జనవరి 14: ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, అయిన ముక్కుల గ్రామం, సంక్రాంతి పండుగ సందర్భంగా కొండారెడ్డి కాలనీలో పట్టాభి సీతారాములు, ఆంజనేయస్వామికి , ఆలయ పూజారి కాకర్ల. లక్ష్మీ ప్రసాద్ వేదమంత్రాలతో, రంగు రంగుల పూలతో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము అంగరంగ వైభవంగా, డప్పులతో, తాళ మేళాలతో, బానసంచాలు, చిచ్చుబుట్లు కాల్చుకుంటూ, కొండారెడ్డి కాలనీ ప్రజలు భజన చేసుకుంటూ ఘనంగా గ్రామోత్సవము మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సానికొమ్ము. రామ కొండ రెడ్డి, కంబాలపల్లి. య ల్లారెడ్డి, చిట్యాల. వేమారెడ్డి, యువకులు, కొండారెడ్డి కాలనీ ప్రజలందరూ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద దోర్నాల్లో వెంకటేష్ ఫ్యాన్సీస్ సంక్రాంతికి వస్తున్నాం సందడి




దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, పెద్ద దోర్నాల లోసంక్రాంతికి వస్తున్నాం చిత్రం విడుదల సందర్భంగా మంగళవారం దోర్నాల్లో విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ సందడి చేశారు. దోర్నాలోని భ్రమరాంబ థియేటర్ వద్ద వెంకటేష్ ఫ్యాన్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేశారు. అనంతరం కొబ్బరికాయ కో ట్టి సినిమా బ్లాక్ బస్టర్ కావాలని కోరుకున్నారు. సంక్రాంతి విజేత సంక్రాంతికి వస్తున్నాం అనే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖని కల్చరల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మకరసంక్రాంతి పురస్కరించుకొని కైట్ ఫెస్టివల్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) : స్థానిక పీజీ కాలేజీ గ్రౌండ్ వేదికగా ఖని కల్చరల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్య అతిథిగా ముందుగా భోగిమంటలను.అంటించి అనంతరం కైట్ ఫెస్టివల్ పాల్గొని పతంగినిఎగరవేశారు.ఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులుమేధావులు.సింగరేణి కార్మికులు,వ్యాపార వేత్తలు, యువకులు,విద్యార్థులు,సంబండ వర్గాల ప్రజలందరూ కుటుంబ సభ్యులందరూ అధికసంఖ్యలో హాజరయ్యి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఖని కల్చరల్ క్లబ్ నిర్వహణ కమిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి... క్రీడల్లో గెలుపు ఓటములు సహజం.. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాదర వేణి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్స్ బుధవారం సాయంత్రం ముగిసాయి. ఇందులో విజేతలైన వారికి స్థానిక నాయకులతో కలిసి బహుమతులను అందించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు గారు మాట్లాడుతూ క్రీడల్లో ఓడినా గెలిచినా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తెలుగు వారి సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబింప చేసే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు. ఈ టోర్నమెంట్స్ ను స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాలని



ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. విన్నర్ గా నిలిచిన వెంకట్రావుపల్లి జట్టుకు రూ.10 నగదు బహుమతిని, రన్నర్ గా నిలిచిన కాపులపల్లి జట్టుకు రూ .5 వేల నగదు బహుమతిని, షీల్డ్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఎడెల్లి శంకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి, సుకన్య, గాజుల ప్రవీణ్, నల్లపు తిరుపతి, పిట్టల స్వామి, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీ పరిధిలోని పేదలకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచెయ్యాలి

### గుండు వెంకటనర్సు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి




మోత్కూర్, మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వ్యవసాయ పేద కూలీలకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద సంవత్సరాని 12 వేల రూపాయలు వర్తింప చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం రోజున ఆయన మోత్కూర్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.... మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో దాదాపు నాలుగువేల కుటుంబాలు పేదరికంలో ఉన్నాయని, మేజర్ గ్రామ పంచాయితీ తో పాటు, బుజిలాపురం, కొండగడప, గ్రామాలను విలీనం చేసి మున్సిపాలిటీ ఏర్పాటు చేయడంతో, ఉపాధి హామీతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం లేకుండా పోయిందని, దీనివల్ల పేదలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మోత్కూర్ మున్సిపాలిటీ మొత్తం కూడ వ్యవసాయ అదారిత ప్రాంతం కావడంతో, మున్సిపాల్టీ పరిధిలో ఇప్పటికే నిరుపేద వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికి 12 వేల రూపాయలు ఇస్తామని, హామీ ఇచ్చి, అమలుకు వచ్చే సరికి మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద కూలీలకు వర్తించకుండా ఉపాధిహామీ జాబ్ కార్డు లింక్ పెట్టడం సరికాదని, ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు కూడ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు మెగసింథ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలలో ప్రముఖ సంస్థ అయిన మెగసింథ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సీబీఐటీ క్యాంపస్‌లో ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో సంతకాల కార్యక్రమం జరిగింది.పరిశోధన, ఆవిష్కరణలు మరియు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి సాంకేతిక పురోగతికి సహకార వాతావరణాన్ని పెంపొందించడం ఎమ్ఒయు లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు ఐ ఓ టి వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో పరిశోధన మరియు అభివృద్ధి ప్రాజెక్టులపై పరస్పర కలిసిపనిచేయటం. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ మరియు ప్లేస్‌మెంట్ అవకాశాలను అందిచటం. సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మరియు హ్యాకథాన్‌లను నిర్వహిస్తురని తెలిపారు.

ఈ సందర్భంగా సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్య భవిష్యత్తును రూపొందించడంలో పరిశ్రమలు-విద్యాసంఘాల సహకారం ఎంత ముఖ్యమో వివరించారు. అతను ఇలా పేర్కొన్నాడు, "మెగసింథ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఈ ఎమ్ఒయు అకడమిక్ పరిజ్ఞానం మరియు పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఒక ముఖ్యమైన అడుగు. ఇది డైనమిక్ టెక్ ల్యాండ్‌స్కేప్‌లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలతో మా విద్యార్థులను శక్తివంతం చేస్తుంది.మెగసింథ్ టెక్నాలజీస్ డైరెక్టర్ శ్రీమతి తాండు సౌజన్య భాగస్వామ్యం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. " ప్రతిభావంతులైన ఇంజనీర్లను ఉత్పత్తి చేసే బలమైన వారసత్వాన్ని కలిగి ఉంది మరియు అటువంటి గౌరవనీయమైన సంస్థతో సహకరించడం మాకు చాలా ఆనందంగా ఉంది. కలిసి, మేము ఆవిష్కరణలను నడపడం మరియు పరిశ్రమ కోసం ప్రభావవంతమైన పరిష్కారాలను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాము, "అని ఆయన చెప్పారు.ఈ ఎమ్ఒయు విద్యార్థులు మరియు అధ్యాపకులకు కొత్త మార్గాలను తెరుస్తుందని, అత్యాధునిక పరిశోధనలో పాల్గొనడానికి మరియు వాస్తవ ప్రపంచ సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి వారిని ప్రోత్సహిస్తుంది. ఇంజనీరింగ్ విద్యలో అగ్రగామిగా కొనసాగుతోంది, అకడమిక్ ఎక్సలెన్స్ మరియు పరిశ్రమ సంసిద్ధతకు దాని నిబద్ధతను బలపరుస్తుంది.ఈ సందర్భంగా ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కె. వసంత్, ప్రొఫెసర్ నరహరి శాస్త్రి, డాక్టర్ ఎం. రమణారెడ్డి, ప్రొఫెసర్ గణేశ్వరరావు, శ్రీ కె. గంగాధరరావు, పీఆర్వో డాక్టర్ జీఎన్ఆర్ ప్రసాద్ తదితరులు హాజరై మెగాసింత్ టెక్నాలజీస్ డైరెక్టర్‌ను అభినందించారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన మీసాల తరుణ్ కుమార్ వయసు 22 సంవత్సరాలు బుధవారం ఉదయం 6.00 గంటల సమయంలో వ్యవసాయ బావి వద్ద కానుగు చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడని చుట్టుపక్కల వారు గమనించి దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఫిర్యాదుదారుడు మీసాల బిక్షపతి తండ్రి చంద్రయ్య వయసు 50 సంవత్సరములు అతని రెండవ కుమారుడు మీసాల తరుణ్ కుమార్ ఇంటికి ఆలస్యంగా వచ్చినందుకు తండ్రి మందలించినందుకు మనస్థాపం చెంది కానుగు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

## రేవంత్ రెడ్డిది నియంకృత ప్రజాపాలన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేటేశం గౌడ్



జిన్నారం, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలో బి ఆర్ స్ పార్టీ నాయకులను సోమవారం రాత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేసినందుకు నిరసనగా మంగళవారం జిన్నారం మండలం బి ఆర్ స్ పార్టీ నాయకులను అక్రమ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ స్ పార్టీ నాయకులు సంక్రాతి పండుగ రోజు కూడా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం




నియంకృత ప్రజాపాలన నడుస్తుంది అని ఈ ప్రభుత్వం పాలన గాలికి వదిలేసి అక్రమ కేసులు పెడుతుంది అని తెలిపారు.అక్రమ అరెస్టు కు నిరసనగా సంక్రాంతి వేళా పోలీస్ స్టేషన్లోనే గాలి పటాలను ఎగురవేసిన బిఆర్ఎస్ నాయకులు జి వెంకటేశం గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్, పార్టీ నాయకులు మాజీ సర్పంచులు శివరాజ్, జనార్దన్, వెంకటయ్య, కదీర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మంద రమేష్, సింహ రెడ్డి,మోహన్,శ్రీకాంత్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్, లింగం, మల్లేష్,నర్సింగ్ రావూ,రాజ్ కుమార్,నిఖిల్ గౌడ్,సాయి గౌడ్,శివ,వెంకటేష్,నరేష్, వికాస్, విక్రమ్,సంజీవ్, రాజు తదితరు లను పోలీసులు అక్రమ అరెస్ట్ చేశారు. నాయికోటి రాజేష్,పార్టీ మండల అధ్యక్షులు జిన్నారం)

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): గుమ్మడిదల మండల కేంద్రంలో సిజిఆర్ యువసేన సభ్యులతో కలిసి పతంగులు ఎగరేసిన ఆయన, ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషం, శ్రేయస్సు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్టు సభ్యులు సూర్యనారాయణ కుంటి మల్లేష్ ముదిరాజ్ వినోద్ సిజిఆర్ యువసేన సభ్యులు బాబు యాదవ్ మురళి యాదవ్ అరవింద్ రెడ్డి సాయి యాదవ్ రోహిత్ రెడ్డి ఈశ్వర్ లక్ష్మణ్ యశ్వంత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




గుమ్మడిదల (శుభోదయం న్యూస్) : గుమ్మడిదల మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కాసోజి రవీంద్ర చారి ఆధ్వర్యంలో సంఘం వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విశ్వకర్మ సంఘం ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే దిశగా ఈ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమైనది. యువతతోపాటు సభ్యులు సంఘానికి మరింత బలాన్ని చేకూర్చాలని" అన్నారు. అలాగే, సంఘం సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు సూర్యనారాయణ జయపాల్ రెడ్డి కుంటి మల్లేష్ ముదిరాజ్ వినోద్ విశ్వకర్మ సంఘం నాయకులు కమ్మరిసత్యనారాయణచారి దామోదర్ చారి అశోక్ చారి లక్ష్మణ్ చారి మల్లేష్ చారి రమేష్ చారి సత్యనారాయణచారి నరసింహచారి శివకోటయ్య చారి వీరాచారి సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# సాంస్కృతి విభాగం చైర్మన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన..

### దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, కార్యదర్శి మహారాయుడు, ఏపీ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్):మూలవాసుల పండుగ కనుమ సందర్భంగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతి విభాగం చైర్మన్ గా నియమించిన, దళిత బహుజన యుద్ధనౌక గద్దర్ కూతురు వెన్నెల గద్దర్ ని తెలంగాణ దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ ఆధ్వర్యంలో చిరు సత్కారం చేయడం జరిగింది.



ఈ సందర్భంగా ఏపీ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ , దళిత జర్నలిస్టుల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ , గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మహా రాయుడు పాల్గొనడం జరిగింది. అనంతరం బోధిధర్మ స్కూల్ ఆవరణలో గల అమరుడు గద్దర్ స్మృతి వనాన్ని సందర్శించి బహుజన యుద్ధనౌక గద్దర్ కు ఘన నివాళులు అర్పించడం జరిగింది.

## మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసిబి దాడులు



స్టేట్ బ్యూరో, బాలకృష్ణ ఇబ్రహీంపట్నం జనవరి 15 ఇబ్రహీంపట్నం (శుభోదయం న్యూస్): మెట్ పల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు5000 లంచం తీసుకుంటూ ఏ సి బి కి చిక్కిన.ఔట్ సోర్సింగ్.ఉద్యోగి రవి ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్.గ్రామానికి చెందిన. సుంకె విష్ణు తన భూమి మార్ట్ గేజ్ కోసం ఇటీవల సబ్ రిజిస్ట్రార్ అసీఫొద్దీన్ ను సంప్రదించాడు.భూమి మార్టేజ్ చేసేందుకు 10 వేల రూపాయలు ఇవ్వాలని రవి డిమాండ్ చేయగా చివరకు 5000 ఇచ్చేందుకు.అంగీకారం కుదిరింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవికి 5000 రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ.అధికారులు పట్టుకునిసబ్ రిజిస్ట్రార్ అసీఫొద్దీన్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి రవి తో డాక్యుమెంట్ రైటర్ రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏసీబీ అధికారులు. తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందించాలి : జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్: స్టేట్ బ్యూరో బాలకృష్ణ (శుభోదయం న్యూస్) ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కే. వీర బ్రహ్మచారిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి



పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని సూచించారు,అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు,ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డి ఎ వో విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, డి హెచ్ ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## వడాయిగూడెం గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేత

యాదగిరిగుట్ట యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో బుధవారం రోజు దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ నేతృత్వంలో గ్రామ బొడ్రాయి సెంటర్ లో ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామ మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన ఎరుకల ప్రవళిక మొదటి బహుమతిగా 9 వేల రూపాయలు గెలుపొందగా , రెండవ బహుమతిగా 6 వేల రూపాయలను కోట సత్యమ్మ , మూడవ బహుమతిగా కావ్య రంజిత్ 3 వేల రూపాయలను బహుమతులను టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు సుమారు 500 రూపాయల విలువగల చీరలను అందజేశారు. గ్రామ బొడ్రాయి సెంటర్లో గంగిరెద్దులతో డోలు బసవన్నలు సయ్యాటలాడారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ వడాయిగూడెం గ్రామంలో గత పది సంవత్సరాలుగా దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని , పోటీలలో గెలుపొందిన వారికి మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను ఈ సంవత్సరం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మరియు కౌన్సులేషన్ బహుమతుల క్రింద 10 మందికి ప్రెషర్ కుక్కర్లను అందజేశారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామంలో అనేక కార్యక్రమాలతో పాటు బొడ్రాయి సెంటర్లో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. గ్రామ మహిళలు ఇంతే ఆదరణతో భవిష్యత్తులో దుర్గామాత ఉత్సవ కమిటీ నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బబ్బురి సురేష్ , దుర్గామాత ఉచ్చ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్ , గ్రామ మాజీ సర్పంచ్ కోట పెద్ద స్వామి , ఎమ్మార్పీఎస్ నాయకులు , నోముల నరసింహ (సీఈవో) , గ్రామ మాజీ వార్డు సభ్యులు , మాజీ కోఆప్షన్ సభ్యులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదలో బహుజనులకు వాటా దక్కాలి అంటే, బహుజనులు పరిపాలకులు కావాలి బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య

చిన్నంబావికొల్లాపూర్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బిఎస్పీ అధినేత్రి, ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి గారి 69వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య మాట్లాడుతూ బహుజనుల సంక్షేమం కోసం, తన జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకురాలు మాయావతి గారనీ తెలిపారు. తన చదువు అయిపోయిన వెంటనే బహుజన ఉద్యమ జెండా పట్టుకుని, బహుజన ఉద్యమ రథాన్ని మాన్యవర్ కాన్షీరాం నాయకత్వంలో పార్లమెంట్, అసెంబ్లీ లకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. దేశానికి గుండె కాయ లాంటి ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి 4 సార్లు ముఖ్యమంత్రి ఐన ఘనత మాయావతి గారిదని గర్వించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బిఎస్పీ పార్టీ 36 మంది %వీూ% లతో సపోర్ట్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలోనీ 93 శాతం సంపద కేవలం 7 శాతం వ్యక్తుల వద్ద ఉన్నదని వివరించారు. మిగిలిన 7 శాతం సంపద కోసం, దేశంలోని బహుజన ప్రజలంతా పోరాడుతున్నారని అన్నారు. దేశ సంపదలో బహుజన ప్రజలకు వాటా దక్కాలి అంటే బహుజనులు, పరిపాలకులు కావాలని తెలిపారు. పరిపాలకులకు మాత్రమే సంపద పంపిణీలో భాగస్వామ్యం ఉంటుందని వివరించారు. అందుకే బహుజనులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మతపరమైన మైనారిటీలు మరియు అన్ని కులాల పేదలు బిఎస్పీ తో నడవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు. పార్టీలో నిరంతరం యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని, యువతరం బిఎస్పీ పార్టీలో చేరాలని కోరారు. తదనంతరం అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంజి, అసెంబ్లీ కోశాధికారి ప్రశాంత్ కదిరపాడు మధు, జై భీమ్ శంకర్, విధాత, విక్రమ్, విష్ణు, కిరణ్, ప్రకాష్, రాజేష్, శ్యామ్, హరిబాబు, లక్ష్మణ్, గ్రామ కమిటీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలిసి జాకీర్ అహ్మద్

కుప్పం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యశాఖ, ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను నారావారి పల్లెలో కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షులు జాకీర్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కు పుష్పగుచ్చం అందించి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

## తూముకుంటలో ఘనంగా కనుక జయంతి ఉత్సవాలు

కళ్యాణదుర్గం ఇంచార్జ్ ఆరాధ్య దైవం కనుకదాసు జయంతి ఉత్సవాలు తూమకుంట గ్రామంలో పూర్ణకుంభాలతో అంగరంగ వైభవంగా తూముకుంట గ్రామ ప్రజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ముఖ్య అతిథులుగా కురుబ సంఘం మండల అధ్యక్షులు రమేష్,, మాజీ కురుబ సంఘం మండల అధ్యక్షులు కే.పీ. గోపాల్,, తెనగల్లు గ్రామ సర్పంచ్ వరలక్ష్మి వెంకటేశులు,,బి.కె.లక్ష్మణమూర్తి,, బి కె.గంగాధర, బి.కె.హనుమంత రాయుడు, గంగాధర, మల్లప్ప, మాజీ సర్పంచ్ సీనప్ప,బసప్ప, రామంజి,,దేవరాజు వందలాది మంది కురుబ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ గ్రౌండ్లో నిర్వహించిన జీవీఎల్ సంక్రాంతి సంబరాలు! కోలాటం పోటీలలో ప్రధమ బహుమతి మధురవాడ శ్రీ లక్ష్మీ నరసింహ కోలాట బృందం! విజేతలను సత్కరించిన మాజీ రాజ్య సభ సభ్యులు జీవీఎల్!

విశాఖపట్నం,ఏ యూ ప్రాంగణం ఆంధ్ర యూనివర్సిటీ విశ్వ విద్యాలయంలో జివిఎల్ నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలలో సంక్రాంతి పర్వదినాన మంగళవారం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో పట్టణంలో పల్లె వాతావరణం తలపించే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు అద్భుతంగా ఏర్పాట్లు చేసారు. ఈ సంబరాలు జనవరి 11నుండి 14వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలో ఉండేవారు పల్లెలను సందర్శించే ఆహ్లాదం పొందేందుకు ఆసక్తి చూపుతూ భారీగా పాల్గొన్నారు. సంబరాలలో ముఖ్యంగా హరిదాసులు. బసవన్నలు పల్లె నివాసాల వద్ద ఫొటోలు దిగేందుకు ఎక్కువ ఆశక్తి కనబరిచారు. మూడురోజులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి మాజీ రాజ్య సభ సభ్యులు జీవీఎల్ దుష్షాలువాలతో సత్కరించి మోమేంటోలు అందచేసి బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు, సునీత, కల్యాణి ఆధ్వర్యంలో కోలాటం నృత్యం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 45 బృందాలనుండి 510 మంది సభ్యులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కొళాటం పోటీలలో మధురవాడ నుండి పాల్గొన్న శ్రీ లక్ష్మీ నరసింహ కోలాటం బృందం గురువు సిరిపురపు సంతోషి బృందం నకు ప్రముఖ ఐడిబీఐ ఏజిఎం నరేష్ చేతుల మీదుగా మాజీ రాజ్య సభ సభ్యులు జీవీల్ ప్రధమ బహుమతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో జీవీల్ మంగళవారం మాట్లాడుతూ ప్రస్తుత ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు తెలుగు ప్రజలను ఉద్దేశించి పంపించిన వీడియోను స్క్రీన్ పై ప్రదర్శించారు. అనంతరం సంక్రాంతి కార్యక్రమాలలో సాంస్కృతికి కార్యక్రమాలు ప్రారంభించారు. ముఖ్యంగా ప్రజలను ఉద్దేశించి సైబర్ క్రైమ్ లో ఎవరైనా బాధితులు నష్టపోతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సీనియర్ కామెడీ నటులు రాజబాబు ఎంతగానో కామెడీ మరియు డాన్స్ తో అలరించి సందర్శకులను ఆకట్టుకున్నారు. శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు సునీత మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక బృందాలతో దేవాలయాలలో హిందూ ఉత్సవాలలో హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ దేవాలయాలలో సేవా కార్యక్రమాలు కోలాట నృత్య ప్రదర్శనలు చేస్తూ రాబోయే తరం మరింత ఆశక్తి కనబరిచే విధంగా ప్రదర్శనలు ఇస్తున్నామని తెలిపారు. మాజీ రాజ్య సభ సభ్యులు జీవీఎల్ నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో అవకాశం ఇచ్చినందుకు జీవీఎల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు ప్రజలందరీకి సంక్రాంతి శుభాకాంక్షల యూత్ లీడర్ నాగప్ప

రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతి పల్లెలో సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహించుకుంటారంటూ మన తెలుగు ప్రజలకి సంవత్సర కాలంలో వచ్చే అతి ముఖ్యమైన పండగ ముఖ్యంగా రైతులు ఇంటికి వచ్చిన తమ పాడిపంటలను ఉద్దేశించి ఈ పండగ జరుగుతుందని, ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులతో బసవన్నలు కోలాహలమై కొన్ని గ్రామాల్లో ఎద్దుల పందాలు, మరియు చిన్నపిల్లలు గాలిపటాలు ఎగరవేస్తూ ముఖ్యమైన తెలుగు పండగగా జరుపుకుంటారని, పండగ జరుపుకుంటున్న ప్రతి యువకునికి నా యొక్క సంక్రాంతి శుభాకాంక్షలు అని వైయస్సార్సీపి యువ నాయకులు నాగప్ప అన్నారు. అంతేకాకుండావాళ్ళ పాత జీవితానికి స్వస్తి పలికి కొత్తగా వాళ్ళ జీవితాల్లో మార్పు రావాలని కోరుకుంటూ భోగ భాగ్యలతో సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని అంతే కాకుండా చేసే ప్రతి పనిలో మంచి జరగాలని. ప్రతి ఒక్కరికి పేరు, పేరున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైసీపీ కుటుంబ సభ్యులకు కూడా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విశాఖ పోలీస్ కమిషనర్ కి సంక్రాంతి శుభాకాంక్షలు! కాంగ్రెస్ నియోజక ఇంచార్జ్ కేవీ సూర్యనారాయణ!

విశాఖపట్నం జ్ఞానపురం గ్రేటర్ విశాఖపట్నం లో 41వార్డ్, జ్ఞానాపురములో బస్సు స్టాప్ దగ్గర ఫుట్ ఫాత్ వద్ద బీహార్, ఒడిశా నుండి వచ్చిన వాళ్ళు మకాం పెట్టి స్కూల్ పిల్లలకి, స్థానికులకు, ఇబ్బంది పెడుతున్నారని చెప్పడం జరిగింది సీపీ ఈ విషయయము స్పందించి చర్యలు తీసుకొంటామని చెప్పారు ఈ సమావేశం లో యస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు కస్తూరి వెంకటరావు, మైనార్టీ సెల్ భాషా, 28వార్డ్ కనకరాజు, సబ్బవరపు శ్రీధర్, మల్లికార్జున్, రవి రాయల్ పాల్గొన్నారు.

## కళ్యాణి సంగీత సాహిత్య కళా సమితి ఆధ్వర్యంలో పాటల కచేరి కార్యక్రమం

కళ్యాణదుర్గం ఇంచార్జ్ నందమూరి తారకరామారావు వర్ధంతి మరియు పట్టణ ప్రముఖులు సంగీతం లో ప్రవీణ్యం పొందిన స్వర్గీయ రాధాస్వామి జయంతి సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల నేతృత్వంలో కార్యక్రమం .నందమూరితారక రామారావు 30వ వర్ధంతి మరియు కళ్యాణదుర్గం పట్టణ ప్రముఖుడు సంగీతంలో ప్రవీణ్యం పొందిన స్వర్గీయ రాధాస్వామి జన్మదినోత్సవ సందర్భంగా పట్టణంలోని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మంటపంలో ఈనెల 18న సాయంకాలం ఆరు గంటలకుక ళ్యాణి సంగీత సాహిత్య కళా సమితి ఆధ్వర్యంలోపాటల కచేరి నిర్వహించబడుతుందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు విచ్చేయనున్నారు.కావున సంగీత సాహిత్య ప్రియులు,ప్రజా సంఘాలు, యువకులు, ఉద్యోగులుమరియు విశ్రాంత ఉద్యోగులు తప్పక హాజరై పాటల కచేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఇట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘము కల్యాణదుర్గం

## శ్రీకాకొళపు వారి ఇంట వినూత్న రీతిలో సంక్రాంతి సందడి

రామచంద్రపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రామచంద్రపురం పట్టణానికి చెందిన శ్రీకాకొళపు చిన్నస్వామి అంజలిదేవి లు తెలుగు లోగిళ్ళలో పెద్ద పండుగైన సంక్రాంతిని మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వినూత్న రీతిలో జరుపుకున్నారు. కొత్త అల్లుడ్ని సంక్రాంతికి ఆహ్వానించే క్రమంలో ఊరి పొలిమేరలో అల్లుడ్ని కలుసుకొని అక్కడ నుంచి బాణసంచాలు కాల్చుకుంటూ బాజా బజంత్రీలు డప్పు మేళాలతో పట్టణమంతా ఊరేగారు. దారి పొడవునా పిల్లలు, పెద్దలు నృత్యాలు చేస్తూ కొత్త అల్లుని తీసుకొని వెళ్లారు. తెలుగువారి సాంప్రదాయ పండుగ అయిన సంక్రాంతి తమ లోగిళ్ళలో పది కాలాలపాటు గుర్తుండిపోయేలా ఎడ్ల బండిపై కొత్త అల్లుడిని కుమార్తెను ఊరేగిస్తూ కోనసీమ సాంప్రదాయాలైన గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలతో ఊరేగుతూ అల్లున్ని వినూత్న రీతిలో అత్తవారింటికి ఆహ్వానం పలికారు. రంగవల్లులను గొబ్బెమ్మలతో అలంకరించి, ఇంటి వద్దనే భోగిమంట వెలిగించి బంధుమిత్రులతో పాటు వేడుక జరుపుకున్నారు. కొత్త దంపతులు సుకన్య, అఖిల్ లకు పెళ్లయి ఈ సంక్రాంతికి 155 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా 155 రకాల పిండివంటలతో అల్లుడుకి భోజనం ఏర్పాటు చేశారు. ఒక అరిటాకుపై జంట భోజనాలను 60 జంటలకు విందు భోజనాలు అందించారు. ఈ సందర్భంగా ట్రెజర్ హంట్ గేమ్ ను ఆడించి ఆ గేమ్ లో గెలిచిన కొత్త అల్లుడు అఖిల్ కు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ను గిఫ్ట్ గా అందించారు.

## అమరాపురంలో ముస్లిమ్స్ సంక్షేమ సంఘం కమిటీ ఏర్పాటు

అమలాపురం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు అమరాపురం మండల వ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనారిటీ సభ్యులు మరియు ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలందర్ నేతృత్వంలో మండల కమిటీ మరియు యూత్ అనుబంధ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ విద్య వైద్య వ్యాపార మనుగడలో మైనారిటీ సంక్షేమం ఎంతో అవసరం ఉందని వారు తెలిపారు. ముస్లిం సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గా ఏ జమీర్ ఉపాధ్యక్షులుగా అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శిగా తాఫీన్ అహ్మద్ గా ఎన్నికైనారు

## మయావతి 69వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు

పల్నాడు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు మోహన్ కుమారి మాయావతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలనాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు భక్కా పరంజ్యోతి మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ పూర్ణచంద్రరావు ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ అలాగే నకరికల్లు మండలం చల్లగుండ్ల దగ్గర రాజీవ్ గాంధీ వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో పేదలకు 20 లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత మాయావతి కే దక్కిందని మహనీయుల పేరు మీద జిల్లాల ఏర్పాటు చేసిన ఘనత మాయావతి కి దక్కిందని అలాగే బహుజనులకు ఐదు సెంట్ల స్థలాల కేటాయించి ఐదు లక్షల ఇళ్లను 2007లోనే కేటాయించిన ఘనత మాయావతి కి దక్కిందని దానిని కాఫీ చేసి ఇక్కడ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ గృహాలను నిర్మించారని ఇలా చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఎన్నో సాధ్యంకాన్ని పనులను సుశాధ్యం చేసిన ఘనత మాయావతి కే దక్కుతుందని కొని ఆడారు ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ అంకమ రావు నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల సామిల్ పాలకొల్లు నాగేశ్వరావు ఆవులు మణికంఠ పట్టణ అధ్యక్షులు జంగాల కిషోర్ దాని వెంకటయ్య గణేష్ మరియు బిఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు

## 2 వేల మంది పేద ప్రజలకు వస్త్రదానం..ముల్లు రమణ

గరివిడిమండలం కుమరాం గ్రామంలో శ్రీ దుర్గా మల్లేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్, చీపురుపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి అయిన ముల్లు రమణ, రమాదేవి దంపతులు సంక్రాతి పండుగ సందర్భంగా 2 వేల మంది పేద ప్రజలకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా ముల్లు రమణ రమాదేవి దంపతులు మాట్లాడుతూ ఈ సంక్రాతి పండుగ ప్రజలందరికి సంతోషం, కీర్తి, మంచి ఆరోగ్యం ఇవ్వాలని, భోగ భాగ్యాలతో ప్రతి ఇల్లు వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఇతరులు పాల్గొన్నారు

## మాచర్ల ఎమ్మెల్యే ఇంటి దగ్గర ముగ్గుల పోటీలు

పల్నాడు:వెల్దుర్తి గ్రామంలో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది పోటీలకు వెల్దుర్తి లోని మహిళలు పాల్గొని విజవంతం చేశారు అనంతరం ముగ్గుల పోటీలో విజేతలు నిలిచిన వారికి బహుమతులు అందించిన శోభారాణి ఈ కార్యక్రమం లో వివిధ మహిళలు మరియు మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తోటి వారికి సహాయం చేద్దాం.నిండు ప్రాణాన్ని నిలబెడదాం

(నెల్లికుదురు ప్రతినిదిలివర్ వ్యాధితో బాధపడుతున్న సలీమ..బ్రాహ్మణ కొత్తపల్లి ఎన్జీఎఫ్ రూ.1లక్ష సహాయం.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చేయి చేయి కలుపుదాం తొటి వారికి సహాయం చేసి నిండు ప్రాణం నిలబెడదామని ఎన్ జి ఎఫ్ అధ్యక్షులు యాకాంతం పిలుపుని పిలుపునిచ్చారు.మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎండి సలీమ గత కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతోంది,వైద్యుల సలహా మేరకు అమెకు చాలా డబ్బు అవసరం ఉంటుంది అన్నారు.వైద్యుల సూచనల మేరకు లివర్ మార్పిడి ఆపరేషన్ చేయాలని ఇందుకురూ.30 లక్షల ఖర్చు అవుతుందని తెలిపారు.ప్రస్తుతం ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది.ఎంజీఎఫ్ సభ్యులు స్వతహాగా సలీమా ఆపరేషన్ కోసం రూ.1 లక్ష బుధవారం ఎన్ జీఎఫ్ అధ్యక్షులు యాకాంతం, జనరల్ సెక్రెటరీ మహిపాల్ రెడ్డి చేతుల మిదుగా అందజేశారు.ఈ సందర్భంగా యాకాంతం మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి నినాదంతో ఏర్పడి 32 మంది సభ్యులతో కొనసాగుతున్న ఎన్ జి ఎఫ్ సంస్థ ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలని ఆదుకున్నదని,సంస్థలో సభ్యునిగా ఉన్న షరీఫ్ తల్లి సలీంమ ను ఆదుకోవడానికి సభ్యులు ముందుకు రావడం, అమెరికాలో ఉన్న చిదిరాల రాజు రూ.50 వేలు పంపించడం అభినందనీయమన్నారు.తమకు తెలిసిన వారితోను ఎన్జీఎఫ్ సభ్యులు సహకారం అందిస్తామనడం మంచితనానికి నిదర్శనమని అన్నారు.ఎవరికి తోచిన విధంగా వారు సహకారం అందించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో ఎన్ జి ఎఫ్ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస చారి, దిలీప్ కుమార్,చిర్ర వెంకట్, చందు,బొల్లు అశోక్ కుమార్, పెరుమాండ్ల సుమన్,అజయ్ గౌడ్,ఎస్. కె.అజీమ్, ఉమేష్, శ్రీపాల్,ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

పల్నాడుస్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో గత 8 సంవత్సరముల నుండి నిర్వహిస్తున్న శ్రీ శారదా మాత ఉచిత నారాయణ సేవలో భాగంగా మాచర్ల ఆర్టిసి బస్టాండ్ వద్ద యాచకులకు, వృద్ధులకు, అనాథలకు స్వయంగా తానే అన్నదానం చేస్తున్నా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చై ర్మన్ మెట్టు గోవిందరెడ్డి. కనుము పండగను పురస్కరించుకొని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్టు మాచర్ల వారి ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ వద్ద 30 మంది యాచకులకు, వృద్ధులకు, అనాథలకు ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి అన్నదానం చేశారు . మానవసేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, ఆకలిగా ఉన్నవారికి అన్నం పెట్టడమే దైవ సేవ అన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతిరోజు నిత్యం మూడు పూటలా బస్టాండ్, రైల్వే స్టేషన్, దేవాలయాలు, చర్చిలు, మసీదు దగ్గర ఉన్నటువంటి యాచకులకు, వృద్ధులకు, అనాథలకు, స్వయంగా తానే అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు . ఈ శారదా మాత ఉచిత నారాయణ సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహాయ, సహకారాలు అందించి ఈ ాార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని మనవి చేస్తున్నట్లు తెలిపారు .

## నాన్‌సెన్స్ - ఇది దేశద్రోహం



న్యూఢిల్లీ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించిన రోజే భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. మోహన్ భగవత్ చేసిన ఈ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశ ద్రోహంతో సమానమని, ప్రతి భారతీయున్ని అవమానించడమేనని రాహుల్ బుధవారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు న్యూఢిల్లీలోని కొట్లా రోడ్డులో కొత్తగా నిర్మించిన కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'ఇందిరా గాంధీ భవన్' ప్రారంభోత్సవం సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. 'మన దేశ స్వాతంత్ర్య ఉద్యమం గురించి, రాజ్యాంగం గురించి తాను ఏమనుకుంటున్నారో ప్రతి రెండు మూడు రోజులకు దేశానికి తెలియజేయగల ధైర్యం మోహన్ భగవత్‌కు ఉంది. భారత రాజ్యాంగం చెల్లదని, బ్రిటీష్ వారిపై పోరాటం చెల్లదని ఆయన అంత ధైర్యంగా బహిరంగంగా చెప్పారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. అదే ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని మరే దేశంలోనైనా అయితే అరెస్టు చేసి విచారిస్తారు. ఎన్నో పోరాటాల అనంతరం 1947లో భారత్‌కి వచ్చిన స్వాతంత్ర్యం.. అసలు స్వాతంత్ర్యం కాదని ఆయన చెప్పడం.. ప్రతి భారతీయుడిని అవమానించడమే' అని అన్నారు. ఇలాంటి మాటలు అర్థం లేనివి. వాటిని మనం వినకుండా ఉండేందుకు గల సమయం ఆసన్నమైంది. ఇలాంటి వ్యక్తులు కేవలం చిలుకల్లా బయటకు రాకుండా అరుస్తూ కేకలు వేస్తూ మాత్రం ఉంటారు అని భగవత్‌ని ఉద్దేశించి అన్నారు. కాగా, సోమవారం మోహన్ భగవత్ భారత్‌కు నిజమైన స్వాతంత్ర్యం అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించినప్పుడే అని అన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపింది.

## అతిషి ఓట్ల కోసం.. అడవిలో జింకలా పరుగెడుతోంది



న్యూఢిల్లీ : బిజెపి సీనియర్ నేత రమేష్ బిధూరి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ సిఎం అతిషి ఎన్నికల్లో ఓట్ల కోసం అడవిలో జింక మాదిరిగా పరుగెడుతోందని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఢిల్లీ ప్రజలు వీధుల్లో అష్టకష్టాలు పడుతున్నారు. గడచిన నాలుగేళ్లలో అతిషి జనాల్ని కలవడానికి ఒక్కసారి కూడా రాలేదు. త్వరలో ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున ఆమె ఇప్పుడు వీధుల్లో తిరుగుతున్నారు. అడవిలో జింక పరుగులు పెట్టినట్టు ఆమె ఓట్ల కోసం పరుగెడుతున్నారు' అని అన్నారు. కాగా, బిధూరి వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజి నియోజకవర్గం నుంచి ఢిల్లీ సిఎం అతిషిపై పోటీ చేస్తున్నారు.

## పందెం కోడి చచ్చినా వెయ్యే బతికినా వెయ్యే..!



మామిడికుదురు (కోనసీమ) : ఏనుగు చచ్చినా వెయ్యే.. బతికినా వెయ్యే..! అనే నానుడి చనిపోయిన ఏనుగుకు అంత విలువ ఉంటుందో లేదో తెలీదు కానీ పందెం కోడి మాత్రం చచ్చినా, బతికినా ఖరీదు వేలల్లోనే అన్నది నూరు శాతం నిజం. పౌరుషానికి పరాకాష్టగా ప్రాణాలకు తెగించి పోరాడే పందెం కోడిపుంజుల్లో వీర మరణం పొందిన పుంజును "కోస" అంటారు "కోస" మాంసం అన్న మాట వింటేనే నోట్లో లాలాజలం ఊరుతుంది "కోస"మాంసంలో ఒక్క కొవ్వులే కాకుండా అత్యంత రుచిగా ఉండటంతో ఎక్కువమంది ఈ మాంసము తినాలని ఉబలాటపడతారు. అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ప్రయోజనం పొందాలనుకునేవారు వారికోసం ఎంతైనా రేటు పెట్టి" కోస" మాంసాన్ని కొని పెద్ద పండుగ కానుకగా సమర్పించుకుంటున్నారు. పందెంలో పుంజుల కాళ్లకు కత్తులు కట్టే వాళ్ళ కన్నా, కోస మాంసాన్ని ముక్కలుముక్కలుగా నరికి కూర వండుకోవడానికి అణువుగా ముక్కలు కొట్టే వాళ్లకే సంపాదన ఎక్కువంటే అతిశ యోక్తి కాదు. జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల పందాలు జరుగుతున్నాయి. కోడి పందాల నిర్వాహకులు పోలీసు ఉన్నతాధికారులకు కోసం మాంసం పంపించడానికి అవస్థలు పడుతుంటారు. ప్రతి పందెపు బరి దగ్గర గుండాటలు, మద్యం, పేకాటలు వంటి జూదాలు జరుగుతున్నాయి వాటితో పాటు కోస మాంసాన్ని ముక్కలుగా నరికే దుకాణాలు వెలిశాయి పండగలో తొలిరోజైన భోగినాడు, జరిగిన పందేల్లో వేలాది కోళ్లు పోరాడి నేలకొరిగిపోయాయి. కోస మంచి రుచిగా ఉంటుంది. ప్రత్యేక పెంపకం వల్ల పందెం కోళ్లకు నెలల తరబడి బాదం, పిస్తా, జీడిపప్పు వంటి బలవర్థకమైన ఆహారంతోపాటు ప్రతిరోజు వ్యాయామం చేయిస్తారు. ఈ పెంపకం వల్ల పుంజులు ఎక్కడ కొవ్వు లేకుండా కండతీరి బలముగా తయారవుతాయి. వీటి మాంసంతో పాటు ఎముకలను మాంసాహార ప్రియులు ఇష్టంగా తింటారు.

## సుప్రీం కోర్టులో చంద్రబాబుకు భారీ ఊరట



న్యూఢిల్లీ : సుప్రీం కోర్టులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు భారీ ఊరట లభించింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహిత్గి తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేయడంతో బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం పేర్కొంది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 2023 నవంబర్ లో చంద్రబాబు కు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్ డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లగా.. ప్రస్తుతం ఆ పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. అవసరమైన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. మరోవైపు చంద్రబాబు బెయిల్ ను రద్దు చేయాలని ఓ పత్రికా విలేకరి సుప్రీం కోర్టులో ఇంటర్ లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేశారు. పిటిషన్ దారుడిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరెవరు..? మీకేం సంబంధం..? పిల్ దాఖలు చేయడానికి ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించింది. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ఎందుకు ఉంటారని ధర్మాసనం ప్రశ్నించింది. సంబంధం లేని బెయిల్ వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ఇంకోసారి జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించిన ధర్మాసనం.. సదరు విలేకరి దాఖలు చేసిన ఇంటర్ లొకేటరీ అప్లికేషన్ ను డిస్మిస్ చేసింది.

# 'ఈ' తరంలోనూ ఇవా మన చదువులు




గత ఏడాది జులై 16న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృతిమ మేధా విజ్ఞానం) ప్రశంసా దినోత్సవం సందర్భంగా కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ భారతదేశం ప్రపంచ కృత్రిమ మేధ విజ్ఞాన పవర్ హౌస్‌గా స్థాయిని పెంచుకుంటోందని వెల్లడించింది. అయితే కేంద్ర ప్రభుత్వం చెబుతున్న గొప్పలకు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న వాస్తవాలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. దేశంలోని పాఠశాలల వాస్తవ పరిస్థితుల వివరాలను వెల్లడించే 'యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యుడిఐఎస్ఇ) డేటా ప్రకారం అటువంటి ఆశయాలు నెరవేరడం చాలా బలహీనంగా ఉంటోందని తెలుస్తోంది. దేశంలోని మొత్తం పాఠశాలల్లో కంప్యూటర్ సౌకర్యాలు కేవలం 57.2%, అలాగే ఇంటర్నెట్ సౌకర్యం 53.9% మాత్రమే అందుబాటులో ఉంటోందని వెల్లడైంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు కంప్యూటర్‌లో లేదా ఇంటర్నెట్ ప్రక్రియలను అందిపుచ్చుకునే పూర్తి సామర్థ్యాన్ని ఇంకా పొందలేకపోతుండటం మన దేశం ఎంత వెనుకబడి ఉందో ఆందోళన కలిగిస్తోంది. విద్యాబోధనలో డిజిటల్ పరిజ్ఞానం ప్రభుత్వ పాఠశాలల్లో 44%, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 70%, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 71% విద్యార్థులకు లోపిస్తోందని నివేదిక వెల్లడించింది. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా రాష్ట్రాల వారీగా ఈ ఆధునిక విద్యాబోధన సౌకర్యాల కల్పనలో తేడా బహిర్గతమవుతోంది. బీహార్‌లో 11%, బెంగాల్‌లో 18%, ఉత్తరప్రదేశ్‌లో 21% వరకు కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ధనిక, ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ సౌకర్యాల కల్పనలో తేడాలు ఉంటున్నాయి. కర్ణాటకలో 33 శాతం వరకు ఈ సౌకర్యాలు ఉండగా, కేరళలో 99 శాతం వరకు ఉన్నాయి. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమంటే ఒక ప్రభుత్వం తరువాత వచ్చిన మరో ప్రభుత్వం పాఠశాలలో కంప్యూటర్ అనుసంధాన సౌకర్యాలను మరింత విస్తరింపచేయడానికి ప్రయత్నించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే చదువుల పునాదుల్లోనే విద్యార్థులకు ఆధునిక విద్యాబోధన సౌకర్యాలను దూరం చేస్తే వారి వ్యక్తిగత, వృత్తిపరమైన ఉజ్వల భవిష్యత్తును చిదిమివేసినట్టు అవుతుంది. అంతేకాదు ఇతర మార్గాల ద్వారా కూడా డిజిటల్ నిరక్షరాస్యత ప్రభావం తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందన్న హెచ్చరికలు వస్తున్నాయి. మిశ్రమ డిజిటల్ స్వీకరణ సూచిక ప్రకారం అమెరికా వంటి దేశాల కన్నా భారత దేశంలో ప్రజలు, వ్యాపార సంస్థలు డిజిటల్ వినియోగంలో చాలా తక్కువ స్థాయిలో ఉన్నారని తెలుస్తోంది. దేశంలో గ్రామీణ యువతలో సోషల్ మీడియాను ఉపయోగిస్తున్న దాదాపు 50% మంది పాస్‌వర్డ్‌ను మార్చగలగడం, ప్రొఫైల్‌ను బ్లాక్ చేయడం వంటి కనీస రక్షణ చర్యలను చేయలేకపోతున్నారని స్పష్టమవుతోంది. ఈ రోజు డిజిటల్ స్కూలింగ్ లోటు రేపటికి విద్యార్థులకు ఏ విధమైన అభివృద్ధికి దారి తీస్తుందన్నది ప్రశ్న. ప్రపంచంలోనే ఐదో భారీ ఆర్థిక స్థాయికి ఎదుగుతున్న భారత్‌లో అన్ని పాఠశాలలకు కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలు సమకూరితేనే భావిభారత పౌరుల భవిష్యత్ ప్రగతి పథంలో ముందుకెళ్తుంది. ఈ మేరకు ప్రభుత్వం పెట్టుబడి పెట్టడం అత్యంత ముఖ్యం కూడా. కృత్రిమ మేధ, రోబోటిక్స్, బిగ్‌డేటా ఎనలిటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితర అత్యంత ఆధునిక ప్రక్రియల విస్తరణతో అనేక రంగాల్లో వినూత్న మార్పులు సంతరించుకుంటున్నాయి. వాటి వల్ల ఉపాధి అవకాశాలు కూడా విరివిగా లభిస్తున్నాయి. ఇటువంటి ప్రక్రియల్లో యువతకు నైపుణ్యం అందించడంలోమన చదువులు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయో పరిశీలిస్తే అగమ్యగోచరమే. ఈ కారణాల వల్ల గ్లోబల్ టాలెంట్ కాంపిటీటివ్‌నెస్ ఇండెక్స్ (జిటిసిఐ)లో 134 దేశాల జాబితాలో మన దేశం 103వ స్థానంలో ఉంది. బ్రిక్స్ సభ్య దేశాలైన చైనా 40వ ర్యాంకు, రష్యా 52, దక్షిణాఫ్రికా 68, బ్రెజిల్ 69 స్థానాల్లో ఉన్నాయి. వీటితో పోలిస్తే మన దేశం ఎంతో వెనుకబడే ఉందని చెప్పవచ్చు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిన్‌లాండ్ దేశాల్లో 90 శాతానికి మించి విద్యార్థులు విద్యాభ్యాసం కోసం డిజిటల్ సాధనాలను వినియోగిస్తున్నారు. పోర్చుగల్ ప్రభుత్వం ఇరవై ఏళ్ల క్రితమే పాఠశాల తరగతి గదుల్లో కంప్యూటర్, ఇంటరాక్టివ్ బోర్డులను ఏర్పాటు చేసింది. అమెరికా పాఠశాలల్లో కంప్యూటర్ కోడింగ్ ఫక్కాగా అమలవుతోంది. జర్మనీలో ఉపాధ్యాయులకు డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడంతో పిల్లలకు బోధన సులభతరమవుతోంది. మన దేశంలో మొత్తం 10.17 లక్షల ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం ఐదు లక్షల పాఠశాలలకు మాత్రమే కంప్యూటర్లు, ఇంటర్నెట్ సౌకర్యాలు ఉన్నాయి. తొమ్మిది నుంచి ఆపై తరగతుల విద్యార్థులకు బోధన కోసం ఆధునిక సాంకేతిక సౌకర్యాలు సమకూర్చడానికి 2019లో ఆపరేషన్ డిజిటల్ బోర్డు అనే ప్రణాళిక ప్రారంభమైనప్పటికీ, దేశంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1.30 లక్షల స్మార్ట్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటుకే ఈ ప్రణాళిక పరిమితం అయింది. దీనికి తోడు విద్యారంగానికి ప్రభుత్వ కేటాయింపులు రానురాను దిగజారుతున్నాయి. గత ఆరేళ్లలో జిడిపిలో విద్యకు కేటాయింపులు కేవలం 2.7 నుంచి 2.9 శాతం మధ్యలోనే ఉండడం గమనార్హం. స్వీడన్ 6.7 శాతం నుంచి 6.9 శాతం, బ్రిటన్ 5.3 5.6 శాతం, థాయిలాండ్ 4 4.3 శాతం ఈ విధంగా ఆయా వర్ధమాన దేశాలు తమ జిడిపిలో విద్యకు కేటాయింపులను 5 నుంచి 7 శాతం వరకు పెంచుతుంటే మన దేశం మాత్రం కేవలం కంటితుడుపుగా నిధులను కేటాయిస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన చదువులు ఉండాలంటే జిడిపిలో 6 శాతానికి మించి నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.

# ఎంఎస్‌పి సాధనకు మరోమార్గం




పంటలకు చట్టబద్ధంగా కనీస మద్దతు ధరల సాధనకోసం రైతు సంఘాలు ఢిల్లీ హర్యానా సరిహద్దుల్లో రోజులు, సంవత్సరాలుగా రోడ్డెక్కి ఆందోళనలు సాగిస్తున్నా ప్రభుత్వ వర్గాలనుంచి స్పందన లేదు సరికదా పోలీస్ బలగాలతో రైతుల ఉద్యమాన్నిఅణగదొక్కుతున్నారు. రానురాను ఈ సమస్య జటిలమవుతోంది. నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్న రైతు నాయకుడు జగ్‌జిత్ సింగ్‌దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండడంతో చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని వైద్య చికిత్స అందించాలని అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించవలసి వచ్చింది. దల్లేవాల్ చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం (జనవరి 7) నాటికి 43 రోజులు కావస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎంఎస్‌పి కోసం కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కోసం నిరీక్షించకుండా రాష్ట్రాల వారీగా సాధించుకోవచ్చని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రత్యామ్నాయంగా రైతులకు ప్రయోజనం కలిగించే చర్యలు చేపట్టవచ్చని ది డబ్లింగ్ ఫార్మర్స్ ఇంకమ్ (డిఎఫ్ఐ) కమిటీ సూచిస్తోంది. పంటల ఉత్పత్తి వ్యయం, ఇతర ఖర్చుల ఆధారంగా వ్యయసాయ మార్కెట్ యార్డు ( మండీ)ల్లోనే కనీస ధరకు పంటల వేలం రేటు నిర్ణయించవచ్చని సూచిస్తోంది. దీని వల్ల రైతులకు డిమాండ్, సరఫరా ఆధారంగా లాభం నిర్ణయమవుతుందని సూచించింది. రైతులు రెక్కలు ముక్కలు చేసుకుని పండించే పంటలను ప్రలోభాలతో అతి తక్కువ ధరకు కాజేసే దళారీల నిలువు దోపిడీ విధానాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ కమిటీ (ఎపిఎంసి) యార్డులను నిర్వహిస్తున్నాయి. ఈ యార్డులకు రైతులు తమ పంటలను తీసుకువచ్చి వేలం ద్వారా లాభదాయకమైన ధరలకు పంటలను అమ్ముకోవచ్చు. అయితే ఈ అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ కమిటీ (ఎపిఎంసి) యార్డుల్లో వ్యవసాయ ఉత్పత్తులపై వేలంలో పాల్గొనే పాటదారులు అంతా కుమ్మక్కు (రింగ్) కాకుండా జాగ్రత్తపడాలి. అలాగే పంటల ఉత్పత్తి వ్యయ ఆధారిత ధర కన్నా తక్కువ ధరకు వేలం పాడటానికి అవకాశం ఇవ్వకూడదు. అలా జరగాలంటే పంటకు గిట్టుబాటు ధరను కనీస రిజర్వు ధర (ఎంఆర్‌పి)గా చట్టపరంగా పరిగణించాలి. ఈ విధమైన నిబంధన రాష్ట్ర ఎపిఎంసి చట్టాల్లో పొందుపరిచేలా సవరణలు చేయాలని డిఎఫ్ఐ కమిటీ మాజీ ఛైర్మన్ అశోక్ కె దల్వాల్ సూచించారు. ఇలా చేస్తే కమిషన్ ఏజెంట్లుగా వ్యవహరించే దళారుల ప్రలోభాలకు ఏ రైతు లొంగకుండా నిరోధించడానికి వీలవుతుంది. ఈ కమిషన్ ఏజెంట్లు రైతుల సమ్మతి లేకుండానే తమకు నచ్చిన ధరనే కనీస రిజర్వేషన్ ధరగా ప్రతిపాదిస్తుంటారు. పండించే అన్నదాతకు ధర నిర్ణయించుకునే హక్కులేకుండా ప్రలోభ పరుస్తుంటారు. సాధారణంగా ఈ మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యంగా సాగుతుంది. అలాంటి దోపిడీ విధానాలు సాగకుండా వేలం పాటలను నిబంధనల ప్రకారం నిర్వహించగలగాలి. అయితే ఓపెన్ మార్కెట్‌లో చట్టబద్ధమైన కనీస మద్దతు ధర అన్నది ఎక్కడా లభించదని, మొత్తం వ్యవసాయం అంతా ప్రభుత్వ నియంత్రణలోనే ఉండడమే దీనికి కారణమని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ (ఎన్ఎఎఎస్) ఉపాధ్యక్షుడు పికె జోషి వ్యాఖ్యానించారు. మొత్తం పంటలను సేకరించి, నిల్వచేసి, లాభదాయకమైన మద్దతు ధరకు అమ్మడం అన్నది ప్రభుత్వ నిర్వహణలో సాధ్యం కాదు. పక్కాగా మార్కెటింగ్ వ్యవస్థ నిర్వహించాలంటే దానికి తగిన వ్యవస్థల నిర్వహణకు ఎంతో వ్యయప్రయాసలు అవసరం. ఈ విషయంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) బియ్యం, గోధుమలను ఏ విధంగా సేకరిస్తోందో, ఎలా నిల్వచేసి విక్రయిస్తోందో ఉదాహరణగా చెప్పవచ్చు. బియ్యం, గోధుమల సేకరణ, నిల్వ, విక్రయాలకు ఎఫ్‌సిఐ చేసే వ్యయం, ప్రైవేట్ వ్యాపారులు చేసే ఖర్చు కన్నా ఎంతో ఎక్కువగా ఉంటోందని జోషి ఉదహరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వివాదాస్పద వ్యవసాయ చట్టాల పరిశీలనకు సుప్రీం కోర్టు నియమించిన నిపుణుల కమిటీలో జోషి సభ్యునిగా 2020 వరకు పనిచేశారు. జోషి పరిశీలన ప్రకారం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను చట్టబద్ధం చేయడం అంటే ప్రైవేట్ వ్యాపారస్థుల్ని పూర్తిగా కనుమరుగు చేయడమే అవుతుంది. అయితే ఈ మేరకు ప్రభుత్వం ఎఫ్‌సిఐ రీతిలో ప్రతి పంట సేకరణకు, నిల్వకు, విక్రయానికి కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంటుంది. అలాగే దీనికి అనుసంధానంగా కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయక తప్పదు. ఇవన్నీ సమకూర్చాలంటే భారీ ఎత్తున పెట్టుబడులు చాలా వరకు భరించవలసి వస్తుంది. పంటలకు లాభదాయకమైన ధరలు రావాలంటే ధరల లోటును భర్తీ చేసే వ్యవస్థ తప్పని సరి. అంటే కనీస మద్దతు ధరకు మార్కెట్ రేటుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేయడం. ధరల బీమా వ్యవస్థ, పంటకు గిట్టుబాటు ధర ముందుగా నిర్ణయించడం, అది వచ్చేవరకు గిడ్డంగిలో పంటకు భద్రత, నాణ్యత పరిరక్షణ వంటి గిడ్డంగి రశీదు పద్ధతి (వేర్‌హౌస్ రిసీప్ట్) ని అనుసరించడం వల్ల రైతులకు మేలే జరుగుతుంది. మిగులు ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించే వాణిజ్య విధానాన్ని ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది. డిఎఫ్ఐ కమిటీ సిఫార్సు చేసిన పంటకు రిజర్వు ధర (ఎంఆర్‌పి) అనేది చాలా కష్టతరమైనది. ఒక జిల్లాలో ఎకరాకు వచ్చే దిగుబడి బట్టి పంటకు రిజర్వు ధర ఆధారపడి ఉంటుంది. అన్నిచోట్లా రిజర్వు ధర ఒకేలా ఉండదు. ఇందులో ఆయా ప్రాంతాల వ్యవసాయ పరిస్థితి బట్టి కూడా రిజర్వు ధర నిర్ణయమవుతుంది.

# ఆదివాసీల ఆరాధ్యుడు



మన దేశం కాదు, మన ఊరు కాదు, మన భాష కూడా తెలియదు. ఆయనకు తెలిసిందల్లా ఆదివాసీలకు అభివృద్ధిని పరిచయం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజనులదరికి చేరవేసేలా ఆదివాసీ గూడాలలో చెరగని ముద్ర, శాశ్వత స్థానం పదిలపరుచుకున్న ఆదివాసీల ఆత్మబంధువు, మానవ పరిణామ శాస్త్రవేత్త, దివంగత ప్రొఫెసర్ క్రిస్టఫర్ వాన్ ఫ్యూరర్ హైమెన్‌డార్ఫ్ ఆస్ట్రియా దేశం వియన్నా నగరంలో 199 సంవత్సరంలో జన్మించాడు. లండన్ విశ్వవిద్యాలయం నుంచి మానవ పరిణామ శాస్త్రంలో డాక్టరేట్ పొందారు 1936లో ఉద్యోగరీత్యా భారత్‌కు వచ్చి నిజాం కాలేజీలో ప్రొఫెసర్‌గా పని చేశాడు. 1928 నుండి 1940 వరకు బ్రిటీష్ పాలనలో కెరమెరి మండలం జోడేఘాట్ అటవీ ప్రాంతంలో కుమురం భీం ఆధ్వర్యంలో జల్, జంగిల్, జమీన్ నినాదంతో నిజాం సైనికులకు గోండులకు మధ్య తీవ్ర పోరాటం జరిగింది. నిజాం సైన్యాన్ని ముప్పుతిప్పలు పెట్టిన భీమ్ ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమినాడు ద్రోహి ఇచ్చిన సమాచారంతో జోడేఘాట్ గుట్టల్లో ఈ యుద్ధ వీరుడు అసువులు బాశారు. ఈ నేపథ్యంలో ఆదివాసీల తిరుగుబాటుకు గల కారణాలను, మూలాలను వెతకాలని పరిశోధించడానికి నిజాం ప్రభుత్వం ప్రొఫెసర్ హైమెన్‌డార్ఫ్‌ను ఆదిలాబాద్‌కు పంపింది. అలా 1940 సంవత్సరంలో ఆయన తన సతీమణి బెట్టి ఎలిజబెత్‌ను వెంటబెట్టుకొని వచ్చి ఆదివాసీల జీవితాలపై అధ్యయనం చేయడానికి జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో అడుగుపెట్టాడు. వారి రాక గిరిజనుల తలరాతలు మార్చింది. అక్కడ చుట్టూ కొండల మధ్య జీవనం సాగిస్తున్న లచ్చు పటేల్ వీరికి ఆవాసం కల్పించడం జరిగింది. ఇతడు ఆదివాసీల జీవితాలను పరిశోధించడమే కాకుండా వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ఆదివాసీల అభివృద్ధికి సూచనలు చేయడమే కాకుండా పలు ప్రామాణిక గ్రంథాలు రాశారు. ది గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్ అనే గ్రంథంలో ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలను పొందుపరిచారు. శక్తివంచన లేకుండా పరిశోధన చేసి ఆదివాసీలకు జల్, జంగిల్, జమీన్‌పై పూర్తి అధికారాలు ఉండాలని గ్రంథంలో సూచించారు. హైమెన్‌డార్ఫ్ నిజాం సర్కారుకు ఆదివాసీల జీవన విధానం ఉద్యమాలను నిజాం సర్కారుకు నివేదించడంతో ఆదివాసీలకు సర్వహక్కులు కల్పించారు. ఆదివాసీలతో మమేకమైన మూలంగా గిరిజనుల్లో శాశ్వతంగా ఉండిపోయారు. ఆదివాసీల గుండెల్లో చెరగని ముద్ర వేయించుకున్నారు. ఆదివాసీలతో ఏర్పడిన అనుబంధానికి ప్రత్యేకగా డార్ఫ్ దంపతులు తమ కుమారుడికి లచ్చు పటేల్ అని గిరిజనుడి పేరు పెట్టుకున్నారు. కొంత కాలానికి 1990లో బెట్టి ఎలిజబెత్ కన్నుమూయడంతో ఆమె కోరిక మేరకు మార్లవాయి గ్రామంలో గోండు సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరిపించారు. 1995లో ఇంగ్లాండులో మృతి చెందిన హైమెన్‌డార్ఫ్‌కు కూడా మార్లవాయిలోనే ఎలిజిబెత్ సమాధి పక్కన ఇతని సమాధి కట్టారు. వారి విగ్రహాలను కూడా గ్రామంలో ఏర్పాటు చేశారు. అయితే డార్ఫ్ మరణం తర్వాత 17 సంవత్సరాలకు అంటే 2012 ఫిబ్రవరి 27న అతని కుమారుడు లచ్చు పటేల్ అలియాస్ నికోలస్ తండ్రి అస్థికలను మార్లవాయికి తీసుకువచ్చి తల్లి సమాధి పక్కన ఉన్న తండ్రి సమాధిలో ఐక్యం చేశాడు. ప్రతి సంవత్సరం ఇక్కడి ఆదివాసులు హైమెన్‌డార్ఫ్ వర్ధంతిని ప్రతి ఏట జనవరి 11న గోండు సాంప్రదాయం ప్రకారం నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కోసం వారు అందించిన సేవలను సహకారాన్ని స్మరించుకుంటారు. ప్రతి ఏటా పుష్యమాసంలో నిర్వహించే కేస్లాపూర్ నాగోబా జాతరలో గిరిజన దర్బార్ ఏర్పాటు చేయడం ఆయన పుణ్యమే. ఈ విధంగా హైమెన్‌డార్ఫ్ ఒక శాస్త్రవేత్తగానే మిగిలిపోకుండా ఆదివాసీల బతుకుల్లో వెలుగులు నింపిన బాంధవ్యుడు.